ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

డిసెంబర్ 10, 2006

Entered



సెల్లులో ఏముందీ ?!

హ్యాపీ బర్త్‌డే

(10.12.2006 నుంచి 16.12.2006 వరకు)

మన్సూమ్
1సం॥, డిసెంబర్-12
సహేదా-అవిద్
మనజిపేట్-మ॥నగర్

బి. ఆదిత్యసాయి
3సం॥, డిసెంబర్-10
చంద్రావతి-అన్నాజీరావు
మాధవధార-విశాఖ

ఎం.త్రిశూల్ కుమార్
డిసెంబర్-16
అనిత-సత్యనారాయణ
యాపల్‌గూడ-ఆదిలాబాద్

కె. కమల్‌రాజ
7సం॥, డిసెంబర్-12
ఇంద్రాణి-నాంచారయ్య
మచిలీపట్నం-కృష్ణా

అక్షయ(అఖి)
అరుణజ్యోతి-అశోక్
ఇబ్రహీంపట్నం-రంగారెడ్డి

డి. రక్షిత
డిసెంబర్-10
సత్యవతి-రాజేశ్వర్
బోథ్-ఆదిలాబాద్

బి. లాస్య
1సం॥, డిసెంబర్-11
శకుంతల-ఉమామహేశ్వరరావు
కవిటి-శ్రీకాకుళం

జతిన్
1సం॥, డిసెంబర్-12
వేణుకుమారి-వెంకటేశ్వరరావు
హనుమంతపురం-కృష్ణా

సి. హెచ్.వైష్ణవి
1సం॥, డిసెంబర్-14
విజయ-శ్రీనివాస్‌రెడ్డి
రామారం-మెదక్

సిహెచ్.రినా
5సం॥, డిసెంబర్-12
సునీత-గోపి
అంతర్వేది-తూ॥గో॥

కె. హిమవర్ష
3సం॥, డిసెంబర్-12
హేమలత-వీరారెడ్డి
వెంకట్రాయపురం-ప॥గో॥

కె. వందిత
8సం॥, డిసెంబర్-14
శ్రీవిద్య-వెంకటేష్
ప్రకాశ్‌రోడ్డు-అనంతపురం

కె. త్రిష
అరుణ-వెంకటేశ్వర్లు
కోయచలక-ఖమ్మం



స్వీయ నియంత్రణ అవసరం

మన అతిథి గురించి...

పేరు	: ఆచార్య జంగా ప్రతాప రెడ్డి
జన్మదినం	: 19 ఆగస్టు, 1952
జన్మస్థలం	: అనంతపురం
ప్రస్తుత హోదా	: తెలుగు అకాడమీ డైరెక్టర్
విద్య	: ఎం.ఎ.లింగ్విస్టిక్స్‌లో గోల్డ్‌మెడలిస్టు, పి.హెచ్‌డి.,(లింగ్విస్టిక్స్)
వృత్తి	: అధ్యాపకత్వం (8 మందికి పిహెచ్.డి., 8 మందికి ఎం.ఫిల్.కు గైడ్‌గా వ్యవహరించారు)
ప్రవృత్తి	: అధ్యాపకుడు
లక్ష్యం	: మంచి అధ్యాపకుడు అనిపించుకోవాలని (ఇది నెరవేరిందని భావిస్తున్నాను)
హాబీలు	: లలిత, సాహిత్యసభల్లో, సమావేశాల్లో పాల్గొనడం
రచనలు	: భాషాసాహిత్యాలలో చాలా పరిశోధనా పత్రాలు సమర్పించారు.
బలం	: నమ్మిన దానిని భయపడకుండా ఆచరించడం
బలహీనత	: అందర్నీ నమ్మడం, లౌక్యం లేకపోవడం
నచ్చిన వ్యక్తులు	: ప్రొఫెసర్ జి.ఎన్.రెడ్డి
నచ్చిన పుస్తకాలు	:మాయామయి నుంచీ శరత్ సాహిత్యం దాకా అన్ని రకాల పుస్తకాలూ ఇష్టమే. తిక్కన భారతం మరీ ఇష్టం.
నచ్చని అంశం	: నిరాశావాదం
మర్చిపోలేనిది	:1977లో మైసూరులోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ లాంగ్వేజెస్‌లో లెక్చరర్‌గా చేరడం, తద్వారా ఆర్థిక స్వేచ్ఛ పొందడం
అవార్డులు	: నేషనల్ కల్చరల్ కమిషన్‌లో, కల్చరల్ బోర్డులో సభ్యత్వం

వ్యక్తికి ప్రతిబింబం సమాజం. మనమెలా ఉంటే సమాజం అలాగే ఉంటుంది. సమాజం బాగు పదాలంటే ముందుగా మనం బాగుపడాలి. కాబట్టి హిపోక్రసీ లేకుండా బతకాలి. ఆత్మ విమర్శ, స్వీయ నియంత్రణ అవసరం. చెడును ఆచరించడమే కాదు, ప్రోత్సహించడమూ తప్పే. చేసిన తప్పులను ఒప్పుకుని సరిదిద్దుకోవడమే మార్పుకు తద్వారా సమాజ విప్లవానికి కారణమవుతుంది. నేను వరకట్నం తీసుకోలేదు. కానీ నా చెల్లెలికిచ్చాను. అది తప్పే. తరవాతి కాలంలో దీనిని సరిదిద్దుకోగలిగాను. ప్రస్తుతం మనం 'సాచెట్ కల్చర్'లో ఉన్నాం. అంటే అంతా 'యూజ్ అండ్ త్రో' పద్ధతే. సరుకుల్లోనూ, మానవ సంబంధాల్లోనూ ఇదే కనిపిస్తుంది. ఈ కారణంతో సమాజం చెడి పోయిందనీ, బాగుపడదనీ అనుకోకూడదు. మార్పు సహజం. అది క్రమంగా సంభవిస్తూనే ఉంటుంది. అయితే ఎవరికి వారు 'సరైన' పద్ధతిలో జీవిస్తూ, సమాజమార్పుకు తమ వంతు తోడ్పాటునందించాలి.

ఈ సంచికలో...

టపా	...	2
సెన్సూ కామన్‌సెన్సు	...	4
సలహాలు	...	5
ఇంటి సంగతులు	...	6
క్యాంపస్ ఛాట్		10
సినిమా కబుర్లు	...	11
బాలనేస్తాలు	...	12
అట్టమీది కథ	...	14

ఇంకా...

ఇలా వుందామా... 7

పసి హృదయాలు



సీరియల్ 8

తెలుగుగడ్డ

కథ 18

ఆడపిల్ల - అలక్ష్యం

అవీ...ఇవీ	...	20
చల్తే... చల్తే	...	21
మనసా... తెలుసా	...	22
విజ్ఞానవీచిక	...	23
కొత్త పుస్తకాలు	...	24

ఇంట్లో రోబోట్లు

26-11-06నాటి స్నేహలో అట్టమీది కథ 'ఇంట్లో రోబోట్లు' చాలా చక్కగా ఉంది. రోబోట్ల గురించి మాకు మంచి అవగాహన కలిగింది. సైన్సును రారాజుగా నిలిపే అద్భుత ఆవిష్కరణే... రోబోట్ల సాక్షాత్కారంగా పేర్కొనవచ్చు. 'ఆరోగ్యం'శీర్షికలో చెప్పిన డీ-అడిక్షన్ చికిత్స మందు మానేద్దామనుకునే వారికి అద్భుతమైన ప్రక్రియగా చెప్పొచ్చు. 'అవీ...ఇవీ'లోని అంశాలన్నీ అలరింపజేశాయి. విజ్ఞానవీచికలో చంద్రునిపై పరిశ్రమల విషయం చదువుతుంటే, టెక్నాలజీ పతాకస్థాయిని చేరుకుందేమో అనిపిస్తోంది. ముందు మనం సరిగ్గా ఉండాలన్న తోటవైకుంఠంగారి ఆదర్శవాక్యాలు అందరికీ శిరోధార్యాలే. 'క్యాంపస్‌ఛాట్' మధురంగా సాగుతోంది. 'సినిమా కబుర్లు' బావుంటున్నాయి. గంగపుత్రులు కథ ఆసక్తికరంగా ఉండి, చదివింపజేసింది.

నేమాన సుభాష్‌చంద్రబోస్, ఇలిసిపురం, శ్రీకాకుళం

బాగున్నాయి

స్నేహలోని శీర్షికలన్నీ బాగున్నాయి. చివరిపేజీలో అందించే 'బాలల కథ' చాలా బాగుంది. 'అవీ...ఇవీ'శీర్షికలోని జోక్సు నవ్వించేట్లుగా ఉన్నాయి. 'చిన్నారి చిత్రకారులు' శీర్షికలోని చిత్రాలు చాలా బాగున్నాయి. 'మన అతిథి గురించి' శీర్షికలో అతిథులు చెప్పే విషయాలు చాలా బాగున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే స్నేహలోని అన్ని శీర్షికలూ చాలా బాగున్నాయి. 'సచిన్‌కు బూస్ట్ అంటే ఇష్టం నాకు స్నేహ అంటే ఇష్టం'.

ఎమ్. సంతోష్ నాయక్,

తిరుమల గిరి, నల్లగొండ

సినిమా కబుర్లు

ఈ నెల 26న వెలువడిన 'స్నేహ' సంచిక ప్రజాశక్తి పాఠకులను పరవశింపజేసింది. శీర్షికలన్నీ మనోహరంగా ఉన్నాయి. ముఖ్యంగా సినీరచయిత శ్రీ పరుచూరి గోపాలకృష్ణగారి కబుర్లు ఆసక్తికరంగా సాగిపోతున్నాయి. తెలుగువారందరూ చదవదగినవి ఈ సినిమా కబుర్లు. తెలుగువారే తెలుగును నిర్లక్ష్యం చేయడం విచారకరం. దేశభాషలందు తెలుగులెస్స. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్. తేటతెలుగు తేనెలొలుకు అనిపించుకున్నది. ప్రాచీన భాషగా తెలుగు అర్హత కలిగినది. పాలనాభాషగా తెలుగు అమలులోకి రావాలి. అంతవరకు తెలుగు వారందరూ ఉద్యమించాలి.

కలువకోట మురళీధరస్వామి, జగిత్యాల

ఆసక్తికరంగా

ప్రతి ఆదివారమూ 'స్నేహ' సంచికలో వచ్చే న్యాయసలహాలు, సెంటర్ స్ప్రెడ్‌లోని బాలనేస్తాలు ఆసక్తికరంగా ఉంది. 'స్నేహ' అంటే మాకు చాలా ఇష్టం. మొదటి పేజీలో 'మన అతిథి గురించి' అని మంచి వ్యక్తుల గురించి ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. మీరందించే 'రుచి'లోని వంటకాలు బాగున్నాయి. వాటి ద్వారా రుచికరమైన పదార్థాలు చేసుకోవచ్చు.

-సంతోష్ నాయక్,

జి ఏసురత్నం, తిరుమలగిరి, నల్లగొండ

రుచి

హోమియోపతి మందుల ద్వారా తాగుడు మానితే అంతకన్నా సులభమైన వైద్యం ఏముంటుంది. గుమ్మడికాయ అత్యంత యోగ్యకరమైన దినుసు. ఎంతో ఆరోగ్యకరం. అరటికాయ కూర ఎంతో రుచిగా ఉంది.

వాస్తు రామచంద్ర,

రాంజీనగర్, నెల్లూరు

కథ

'గంగపుత్రులు'కథ చాలా బాగుంది. ముగింపు చదువుతున్నప్పుడు కళ్లు చెమర్చాయి. 'అవీ ఇవీ'లో న్యాయదినోత్సవం సందర్భంగా వేసిన కార్టూన్లు బాగా నవ్వించాయి. విజ్ఞాన వీచికలో చంద్రునిపై పరిశ్రమలు చాలా కొత్త విషయాలను తెలియజేసింది. కవర్‌పేజీ బాగుంది.

శరత్, హైదరాబాద్

ఆసక్తికరంగా

'తెలుగుగడ్డ' సీరియల్ ఆసక్తికరంగా సాగుతోంది. 'సినిమా కబుర్లు' ద్వారా చెబుతున్న విషయాలు చాలా బాగున్నాయి. సెంటర్ స్ప్రెడ్ బాగుంది. మనము మననమ్మకాలు గురించి తెలియజేయడం బాగుంది. స్నేహలోని అన్ని శీర్షికలూ బాగున్నాయి.

కె. కేశవ్, కడప

టెక్నాలజీ...

అట్టమీది కథ 'ఇంట్లో రోబోట్లు' చదివి టెక్నాలజీ ఎంత పురోభివృద్ధి చెందుతుందో తెలుసుకున్నాం. 1961లో జోసెఫ్ ఏంజెల్ బెర్గర్ మొట్టమొదటిసారిగా మరమనుషుల శకాన్ని ప్రారంభించటం ముదావహం. బొగ్గు, క్రూడ్ ఆయిల్ వంటి ప్రమాదభరితగనుల్లో సైతం ఈ మరమనుషులు తమదైన శైలిలో పనులుచేస్తూ, కార్మికులకెంతో సహాయకారులుగా ఉంటున్నారు. ఇప్పుడిప్పుడే చైనా మార్కెట్లోకి ప్రవేశించిన రోబోట్లు వంటావార్పువంటి ఇంటిపనులు చేస్తుండడం, మహిళామణుల మన్ననలందుకుంటుండడం చాలా సంతోషకరమైన విషయం.

అన్ని పనులూ చేసిపెడతానంటూ మనముందుకొచ్చి వాలుతున్న మరమనుషులకూ, వాటి రూపకర్తలకూ మనమెప్పుడూ రుణపడి ఉండాలి. ఈ రోబోట్లు త్వరలో మనదేశానికీ వస్తున్నాయంటే ప్రతివారూ నిజంగా ఎగిరిగంతేయాల్సిన విషయమే.

ఏదేమైనా చైనాశాస్త్రవేత్తలు నాలుగు సంవత్సరాలపాటు శ్రమించి, దాదాపు రెండున్నరలక్షల అమెరికన్‌డాలర్లు ఖర్చు పెట్టి ఇంతటి అభివృద్ధికి పాటుపడడం నిజంగా అద్భుతం.

సారెడ్డి రామచంద్రారెడ్డి, యాడికి, అనంతపురం

రూ.510/-ల ఇంగ్లీష్ కోర్సు రూ.150/-కే

లేటెస్ట్ టెక్నాలజీ సహాయంతో



మొత్తం మూడు డివిజన్ల ప్రత్యేక ఇంగ్లీష్ కోర్స్

డివిజన్-1	డివిజన్-2	డివిజన్-3	రూ.
రూ.130/-	రూ.170/-	రూ.210/-	510/-

డివిజన్-1 ABCD ల నుంచి ఇంగ్లీష్ చదవటం, రాయటం, నేర్పుతూ, ప్రతి ఒక్కరికీ కావలసిన స్థాయిలో స్టాండర్డ్ ఇంగ్లీష్ నేర్పబడుతుంది. ఈ కోర్స్ ఫీజు రూ.130/-

డివిజన్-2 తప్పులు లేకుండా ఇంగ్లీషు రాయుటకు కావలసిన ఆంగ్ల వ్యాకరణం పరిపూర్ణంగా సులభ సూత్రాలతో చాలా ఈజీగా నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.170/-

డివిజన్-3 ఎంతో సులభంగా, ఏ సందర్భంలోనైనా తడబడకుండా, తప్పులు లేకుండా, మంచి నీళ్ళు త్రాగుతున్నట్లుగా మంచి ఇంగ్లీషు మాట్లాడటం నేర్పబడుతుంది. ఈ కోర్సు ఫీజు రూ.210/-

రూ. 150/-కే

ఇవన్నీ!

ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!...

నేను ఒకసారి రైలులో ప్రయాణిస్తున్నాను. నా ప్రక్కసీటులోని వ్యక్తి స్టూడెంట్స్ ఇంగ్లీష్ ఇన్స్టిట్యూట్ వారి పుస్తకాలు చదువుతున్నాడు. నేనూ టైంపాస్ కొరకు ఒక బుక్ తీసుకొని చదివాను. అంతే! నాకు ఆశ్చర్యంవేసింది. "ఇంగ్లీష్ నేర్చుకోవడం ఇంత ఈజీనా!..." అనిపించింది. నేనూ పుస్తకాలు తెప్పించుకుని చదివి ప్రస్తుతం నేను చక్కగా ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నాను.

- కె.కమలాకరరావు, విజయవాడ.

ఇదొక డిఫరెంట్ కోర్స్!

డిగ్రీవరకు చదివిన నేను ఇంగ్లీష్‌లో మాట్లాడలేకపోయేవాడిని, నా మిత్రుని వద్ద ఈకోర్స్ బుక్స్ చూశాను. ఇంగ్లీష్ ఫ్లూయెన్సీకి కరక్ట్‌గా ఉపయోగపడే బుక్స్ యివి. 'ఇదొక డిఫరెంట్ కోర్స్' అని నాకు అనిపించింది.

- వి.కె. రాజు, రాజమండ్రి.

కోర్స్ అద్భుతంగా ఉంది!

అవును! ఈ ఇంగ్లీష్ కోర్స్ చాలా అద్భుతంగావుంది. ఎందుకంటే, బాగా చదివినవారికే కాక, కొద్దిగా చదువుకున్న వారికి కూడా అర్థమయ్యేరీతిలో చెప్పిన విధానం చాలా బాగుంది.

- కె.సురేష్, హైదరాబాద్.

ఎక్కడా చూడలేదు

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ మాట్లాడలేక పోయేవాడిని. సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి అని ప్రకటన చూసి కోర్స్ కొన్నాను. నిజానికి నేను ఇలాంటి కోర్స్ బుక్స్ ఎక్కడా చూడలేదు.

- వై.చంద్రశేఖర్, విశాఖపట్నం.

సులభంగా వుంది

చాలా పుస్తకాలు చూశాను. ఇంగ్లీష్ నేర్పే విధానం ఆ పుస్తకాల్లో అర్థమయ్యేది కాదు నాకు, ఈ కోర్స్ కొని చదువుతుంటే, ఇంగ్లీష్ ఇంత సులభమా అనిపించేంతగా వుంది. చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకొన్నాను.

- జె.శ్రీనివాసులు, తిరుపతి.

STUDENTS' ENGLISH INSTITUTE

POST BAG NO.8569, New No. 203, Habibullah Road, (Near: KodambakkamRly. Stn;) T.Nagar, Chennai - 17.

నాకు ప్రస్తుతం రూ.510/-లు విలువగలిగిన ఇంగ్లీష్ కోర్సు కేవలం రూ.150/-లకే వి.పి.పి. ద్వారా పంపించండి. పోస్ట్‌మేన్‌కి పైకం చెల్లించి ప్యాకెట్‌ని తీసుకుంటానని హామీ ఇస్తున్నాను.

3914

Name: ....

Address: ....

....

....

....

.... Pincode

సెన్సూ కామన్ సెన్సు

రుక్మిణి

కుతూహలం

మనిషిలో పంచేంద్రియాలూ పనిచేస్తాయి. వేటిపని వాటిదే. ఇవిగాక మెదడు చేసే అనేకానేక విధుల్లో 'కుతూహలం' చాలా ముఖ్యమైనది. అనాది మానవుడు మెదలుకుని, నేటి ఆధునిక మానవుడి దాకా ఈ 'కుతూహలం' వల్లనే అభివృద్ధి సాధ్యమయింది. ఇది ఒక అంచనా. ప్రకృతి ధర్మాల గురించి గల కుతూహలం వల్లనే మనిషి నాగరికతను అభివృద్ధి పరుచుకున్నాడు. నిప్పును కనిపెట్టాడు. చక్రాన్ని ఆవిష్కరించాడు.

"వదినా రాత్రి సరళను దాని మొగుడు చడామడా తిట్టాడట... ఎందుకో?" మా ఆడపడుచు అడిగింది.

"ఏమోనమ్మా! నేను గమనించలేదు" అన్నాను.

"అతను తాగడే. రాత్రిగాని కుసింత మందుపుచ్చుకుని వచ్చాడేమో!" మళ్లీ మొహం ఆశ్చర్యంగా పెట్టింది.

"ఏమోనమ్మా... నేను గమనించలేదు" అన్నాను.

"ఏమో... పోనీ ఇది గానీ ఏమైనా తిక్కతిక్కగా వాగిందా?" క్వశ్చన్‌మార్కు.

"ఏ...మో...న...మ్మా...!"

"అసలు... ఒకమాట... చెవికాస్త ఇటు... ఇటు జరుపు... ఇదిగాని ఎక్కడైనా ఎవరితోనైనా అహ... మనకెందుగ్గానీ.... చెప్పలేం... బ్యాంకులో పన్జేస్తుంది గదా. ఏదైనా రామాయణం... మనకెందుగ్గానీ... మొగుడి కంట్లోగానీ పడిందేమో.. అందుకే రాత్రి నాలుగు తన్నులు తన్నుంటాడు. మనకెందుకులే... ఎక్కడైనా అనేవు..." ఇదీ కుతూహలానికి క్లయిమాక్సు. దీనికి ఉన్న అనేకానేక కోణాలలో ఇది ఒకటి. డేంజరస్!

పరుల వ్యక్తిగత విషయాలలో అవసరమైన క్యూరియాసిటీ చూసింది గోరంతలు కొండంతలుగా చేసి, దూల తీర్చుకుంటే మనకొచ్చేదేం లేదు. కానీ అవతలి వ్యక్తులు అపారంగా నష్టపోయే ప్రమాదముంది.

రాజకీయల్లో ఇది చాలా గమ్మత్తుగా ఉంటుంది. దీనివల్ల కొండొకచో లబ్ది చేకూరినా ఇది ప్రమాదాన్నీ మోసుకొస్తుంది. ఫోన్‌టాపింగ్‌లూ ఈ బాపతే! అయితే వాటర్‌గేట్ దెబ్బకు అగ్రరాజ్యధినేత కూడా అతలాకుతలం అయిపోయాడు.

కుతూహలం కొత్త విషయాల్ని నేర్చుకోవడానికీ తద్వారా మనలో ఇంతకుముందు పేరుకుపోయిన కొన్ని పనికిమాలిన చెత్త భావాల్ని వదిలించుకోవడానికీ ఉపయోగపడితే... చాలా సంతోషం! కొత్తజీవితం పట్ల మనిషిలో ఉన్న ఆశే కుతూహలం. వివరాలు తెలుసుకోవాలనే ఆరాటం లేకపోతే... బతుకు నిస్సారమవుతుంది. బతుకుబండి చక్రంలో ఈసురోమంటూ బతికేయాల్సిందే!

అయితే కుతూహలం అత్యంత భయంకరమైనదీనూ! దీనిగురించి ఎంత తక్కువగా మాట్లాడుకుంటే అంత మంచిది. మా శీనుగాడికి అది బాగా వంటబట్టింది. అంటే ఏంలేదు. స్త్రీలు స్నానాలు చేస్తుంటే కంతలోనుండో, డాబాలపైనుండో చూడడం! అయతే ఒకానొక సందర్భంలో సదరు మహిళ భర్త గమనించి, ఏకీలుకాకీలు ఊడబీకింతర్వాత ఆ జిజ్ఞాస కాస్తాతీరింది. దండం దశ గుణం భవేత్ కదా!

అక్షరాభ్యాసం మొదలు పెట్టిన పిల్లల్లో ఈ కుతూహలం అనే ఎలిమెంట్ లేకపోతే పలకా... సంచీ బీరువాలో నూకియ్యాల్సిందే... ప్రపంచంలో ఇన్ని రకాల ఆవిష్కరణలు జరిగి, సాంకేతికంగా ఇంత అభివృద్ధి జరిగిందీ... జరుగుతోందీ అంటే దానికి కారణం ఎందుకు? కవులూ...రచయితలూ... పుంఖాను పుంఖాలుగా సాహిత్యాన్ని కాల్పనిక జగత్తును సృష్టిస్తున్నారంటే దానికి కారణం కుతూహలం కాదా?





పాఠకులకు మనవి

మీకు లేదా మీవాళ్ళకు
న్యాయ సంబంధమైన
ఇబ్బందులేమైనా తలెత్తాయా? ఏం
చేయాలో పాలుపోక
సతమతమవుతున్నారా? అయితే వెంటనే
ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి.
న్యాయవాది
శ్రీ జి.ఎల్.నరసింహారావు
తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా:
ప్రజాశక్తి, ఆదివారం అనుబంధం,
ఫ్లాట్ నెంబర్: 1,
అశోక్ నగర్, హైదరాబాద్ - 500 020.

జి.ఎల్.నరసింహారావు
హైకోర్టు న్యాయవాది
9848994240

మాట మార్చుతోంది... విడాకులు సాధ్యమా...?

మా మిత్రుడికి రెండు సంవత్సరాల కిందట వివాహమైంది. పెళ్లయిన కొద్దిరోజులకే వారి వైవాహిక జీవితంలో కలహాలు మొదలయ్యాయి. కలిసి ఉండలేమని భావించారు. పెద్ద మనుషుల సమక్షంలో ఒక అంగీకారానికి వచ్చారు. విడాకులు తీసుకోవాలనుకున్నారు. ఇది ఆమెకూ సమ్మతమే. ఆ పంచాయితీలో ఆమెకు కొంత డబ్బు ఇచ్చారు. ఇరువురూ అంగీకరించినట్లు కోర్టులో పిటిషన్ దాఖలు పరిచారు. ఆ తర్వాత మా గ్రామంలో భూముల ధరలు పెరిగాయి. అది ఆమెకు తెలిసింది. దాంతో ఆమె మళ్లీ మొదటికొచ్చింది. ఇంకా ఎక్కువ డబ్బులిస్తేనే విడాకులిస్తానంటోంది. ఒకసారి కోర్టులో జడ్జిగారి ముందు విడాకులు సమ్మతమే అని చెప్పాక, మళ్లీ మాటమార్చడానికి అవకాశముందా? ఆమె అడిగినంత డబ్బు మేం ఇవ్వవలసిందేనా? దయచేసి సమాధానం తెలపగలరు.

- కరుణ, ఖమ్మం

ఇరువురి సమ్మతితో తీసుకునే విడాకుల (హిందూ వివాహాల చట్టం)దావాకు, దావా వేసిన రోజునుండి ఆరు నెలల వ్యవధి కోర్టు ఇస్తుంది. ఆ ఆరు నెలలలో ఇరువురూ సమ్మతిస్తేనే కోర్టు విడాకులు మంజూరు చేస్తుంది. ఏ ఒక్కరు సమ్మతించకున్నా విడాకులు ఇచ్చే అధికారం కోర్టుకు ఉండదు. పిటిషనర్లయిన భార్యాభర్తలు, మనసు మార్చుకుని సంసారం చక్కదిద్దుకునే అవకాశం కోసమే ఆ సమయాన్ని ఇస్తారు. కావున ఇరువురి సమ్మతి లేనట్లయితే విడాకులు పొందలేరు.



ఇంటి సంగతులు

ఇంద్రగంటి జానకీబాల

పిల్లకొంచెం - ఇల్లుభారం

చాలా రోజుల తర్వాత మంజులత ఇంటికెళ్లాను. ఈమధ్య పనుల వత్తిడి వల్ల అస్సలు కుదర్లేదు. అది నా చిన్ననాటి స్నేహితురాలు. ఇద్దరం ఒకేవూళ్లో ఉంటున్నాం. తరుచూ ఫోన్లో మాట్లాడుకుంటాం. అదినోరు విప్పిందంటే కష్టాలే కష్టాలు!. దానికిద్దరు పిల్లలు. మొగుడు వ్యాపారం చేస్తుంటాడు. ఎప్పుడూ ఊళ్లు పట్టుకుని తిరుగుతాడు. పిల్లలు, వారి చదువులు, బయటిపనులు, ఇంటిపనులు అన్నీ మంజు మీదే. దానికి క్షణం తీరిక దొరకదు. దాని విశ్రాంతి నాతో ఫోనులో మాట్లాడినప్పుడే..

ఈరోజు... మంజు నీట్‌గా కనిపించింది. ఇల్లంతా శుభ్రం ఉంది. నేలమీద టయిల్స్ మెరుస్తున్నాయి. అపురూప దృశ్యమే! ఎప్పుడూ ఇల్లంతా చిందరవందరగా ఉండేది. సోఫాలనిండా పిల్లల పుస్తకాలూ, కుర్చీలనిండా కప్పులూసాసర్లూ, వాటికింద తినేసిన ప్లేట్లూ, మంచాలనిండా పోగులుపోగులుగా గుడ్డలూ... ఆ ఇల్లు సర్దాలంటే కనీసం ఒక గంటసేపు మనిషి బొంగరంలా తిరుగుతూ పనిచేయాల్సి ఉంటుంది. అలాంటిది ఇల్లు అద్దంలా కనిపించటమే కాదు, మంజు మంచి ముత్యంలా దర్శనమివ్వడంతో ఆశ్చర్యం నన్ను ముంచెత్తింది.

"ఏమిటే మంజూ అంతా చాలా కొత్తగా కనిపిస్తోంది" అన్నాను.

"మూడు రోజుల కిందటే, నా కష్టాలు తీరే మార్గం దొరికిందే. అందుకే కాస్త ఊపిరి పీల్చుకోగలుగుతున్నాను" అంది మంజు.

"ఏమిటే ఆ మార్గం?" అని నేను అడిగేంతలో ఒక పన్నెండేళ్లపిల్ల బయటికొచ్చింది. జుట్టురేగిపోయి, చింపిరిగా ఉంది. బట్టలు నలిగి, మాసి ఉన్నాయి. ఆ పిల్లను చూస్తూనే "ఏమే చంద్రీ ఇంకా అలాగే ఉన్నావా? స్నానం చేసి, ఉతికిన బట్టలేసుకుని, అక్కడ పెట్టిన ఇడ్లీలు తిను అని చెప్పాను కదా" అంది మంజు.

నేను తెల్లబోయి అటుచూశాను. ఆ పిల్ల నల్లగా ఉంది. భయంగా తలూపి మళ్లీ లోపలికెళ్లిపోయింది.

"ఈ చంద్రీ నాకెలా దొరికిందనుకుంటున్నావా? మొన్న మా బాబాయి కూతురు పెళ్లికెళ్లాను. అదొక మహాపల్లెటూరు. అక్కడ మా పిన్ని సలహా మీద దీన్ని నాతో తీసుకొచ్చాను. నిజంగా నా అదృష్టంకొద్దీ ఆ పెళ్లికి వెళ్లాననిపిస్తోంది" అంటూ ముగించింది.

"అంటూ పనిపిల్లను పల్లెటూర్నించి తెచ్చుకున్నావన్నమాట" అన్నాను.

"అవును. ఓ వెయ్యి రూపాయలు వాళ్లకిచ్చాను. నెలకు రెండు వందల యాభై జీతమిస్తాను. భోజనం, బట్టలు ఇంకా దానికేం కావలసినా మనదే బాధ్యత" అంది ఆనందంగా.

"అయితే మాత్రం ఇంతచిన్న పిల్లలను పనిలో పెట్టుకోవడం తప్పు. నీకాసంగతి తెలుసా?" అన్నాడు.

"తప్పోవప్పో అవన్నీ నాకనవసరం. అవసరంలో ఉన్న వాళ్లకు సాయపడుతున్నానన్న తృప్తి కలిగింది. పైగా ఆ పిల్ల నా చేతి కింద ఉంటే చాలా సుఖంగా ఉంది" అంది.

నేను అసహాయంగా చూశాను. నా చూపునూ, నా బాధనూ, నా భావాన్నీ మంజు పట్టించుకున్నట్లుగా లేదు.

"చూడవే- ఈ చంద్రీ నాలుగున్నరకే లేస్తుంది. లేచింది మొదలు పని. మనం ఒక్కసారి చెప్తే చాలు. చదువు రాదు కానీ మహా తెలివిగలది. ఎదిరించి మాట్లాడదు. నా భాగ్యం, నా దేవత, నా ఇంటి దీపం ఈ చంద్రే అనిపిస్తోంది" అంది నాటకీయంగా.

వంటింట్లోకెళ్లి రెండు కప్పులతో కాఫీ తయారు చేసి ఒకటి నాకిచ్చింది చంద్రి.

"మంజూ, ఏమిటే నువ్వు చేస్తున్నపని? పదిహేనేళ్లలోపు పిల్లల్ని ఇళ్లలో పనిపిల్లల్లా పెట్టుకోవడం నేరం. ఈ మధ్య ఆ నేరం చేసిన వాళ్లను శిక్షిస్తున్నారు. తెలుసా" అన్నాను.

"నేరమో చట్టిబండలో నాకు తెలీదు. ప్రాణానికి హాయిగా ఉంది. అదీగాక నేనేం దాన్ని బలవంతంగా తీసుకురాలే" అని కాస్తాగి.

"వాళ్లమ్మే నాకు అప్పగించింది. నా కాళ్లు పట్టుకుంది. పిల్లకింత అన్నం పెట్టి, మీ దగ్గరుంచుకోండమ్మా అని బతిమాలింది"

"అలాగైతే దగ్గరుంచుకుని బడికి పంపి, చదివించు. మంచి బట్టలిచ్చి ఆ పిల్ల సంతోషంగా ఉండేలా చూడు. శుభ్రమైన భోజనం పెట్టి ఆరోగ్యంగా ఉండేలా చేయి. అంతేగానీ..." అంటూ ఇంకా నామాట పూర్తిచేయకముందే మంజు అందుకుంది. "చాల్లే నీ ఆదర్శాలూ... నువ్వూ... పనిచేయడం తప్పా? అయినా ప్రతివాళ్లూ బడికి వెళ్లాలీ, చదువుకోవాలీ అంటే కుదిరేపనేనా" అంటూ నామీదికి లేచింది.

నా ఒళ్లు మండిపోయింది. తమ పిల్లలు చిన్నపనిచేస్తేనే చేతులు కందిపోతాయని బాధపడతారు. మరి అదేవయసు పిల్లచేత ఇంటెడు చాకిరీ చేయించుకోవడానికి వెనుకాడరు. గంటగంటకీ తమ పిల్లలకు ఏదో ఒకటి నోట్లో కుక్కుతూనే ఉంటారు. కానీ ఈ పిల్లలకు మిగిలిన అన్నమో, లేకపోతే రెండు ఇడ్లీలో లెక్కగా పెడతారు. ఛీ వీళ్లేం మనుషులు! వీళ్లనిలా మాటలతో వదలకూడదు. ఎన్ని మాటలు చెప్పినా పట్టించుకోరు. ఏదో పిచ్చివాదన చేస్తారు. పూర్వజన్మ పుణ్యం, తలరాత, దేవుడెలా రాస్తే అలాగే అవుతుంది అని మొదలుపెట్టారు.

"నువ్వు వెంటనే ఆ పిల్లను పన్లోంచి తీసేయ్. వేరే పెద్దవయసున్న మనిషిని పెట్టుకో. ఆ పిల్లను తీసుకెళ్లి హోంలో చేర్పిస్తా. లేదంటావా ఇప్పుడే పోలీసు రిపోర్టిస్తా" అన్నాను గట్టిగా.

రాత్రి మిగిలిన అన్నాన్ని పచ్చడితో కలుపుకుతింటున్న ఆ పిల్ల చకచకా తయారై నా వెంట బయల్దేరింది. చేజారిపోతున్న స్వర్గాన్ని గుడ్లప్పగించి చూస్తున్నట్లు ఉండిపోయింది మంజు. నేను ఆ పిల్ల చెయ్యిపట్టుకుని బయటికి అడుగుపెట్టాను.

పసి హృదయాలు

ఇలా వుందామా...

మొలకలపల్లి కోటేశ్వర రావు

"ఇవ్వాళ పది తీసావు, రేపు ఇరవై తీస్తావు, ఎల్లుండి యాభై, అవతల ఎల్లుండి వెయ్యి...! ఇంత చిన్న వయసులోనే దొంగతనమా? అసలు నాజేబులోంచి పది రూపాయలెందుకు తీశావురా? మన ఇంటావంటా దొంగతనాల్లేవే! నీకెందుకు పుట్టిందిరా ఈ బుద్ధి? నీ సావాసగాడు ఎవడో తీసుకురమ్మన్నట్టున్నాడు. నువ్వు తీసుకుపోయావు! నిన్ను ఈ పనికి పురిగొల్పింది ఎవడు?" అంటూ పదేళ్ల కొడుకు నరేష్‌ని కర్ర తీసుకుని చావ గొడుతున్నాడు రామారావు. అప్పటికే ఒక కర్ర విరిగిపోయింది.

"వామ్మో.... వామ్మో.... నాయనో.... బాబో.... కొట్టొద్దు... దేవుడో....!" అంటూ వాడు ఇల్లు కప్పు లేచిపోయేలా పెద్ద పెద్దగా రంకెలుపెడుతూ, పెడ బొబ్బలతో గావుకేకలు వేస్తూ ఏడుస్తున్నాడు.

"ఇంక చాల్లే, వూరుకోవయ్యా! చస్తాడు, ఇంక ఎప్పుడూ తీయడ్లే" అంది భార్య భానుమతి.

"తీయడని నువ్వు చెబితే ఏట్టే? ఇప్పుడెందుకు తీశాడు? ఇప్పుడు తీసినవాడు రేపుతీయడని గ్యారెంటీ ఏందీ?" అంటూ లాపాయింట్ లాగి, వాడ్ని మరో రెండు పీకాడు.

"అయితే ఎంతసేపు కొడతావు? బిడ్డ చచ్చేదీబతికేదీ తెలియకుండా తంతే ఎట్టా?"

"నువ్వు నోర్ముయ్. అసలు నీ అలుసు చూసుకునే వాడు ఇట్టా పాడైపోయాడు" అంటూ భార్యమీదకి నెట్టాడు.

మంచి కాలక్షేపం! ఇరుగూపొరుగు అక్కడికి చేరారు. వారిని చూసి మహా ఉత్సాహపడిపోయాడు రామారావు.

"అసలు మా వంశంలోనే ఇలాంటి వెధవ పనులు లేవు కదే! మా వంశం ఎంతగొప్పది! ఇలాంటి పనులు చేస్తే వంశప్రతిష్ట ఏమవుతుంది?" రామారావు తన వంశమహోన్నత్యాన్ని ప్రకటించి, ఆ వంశ ప్రతిష్టని నిలబెట్టాల్సిన కర్తవ్యాన్ని గుర్తుచేశాడు.

"అబ్బో, ఉందిలే బోడివంశం... మీదొక వంశం... అదొక సంబడం...!" తేలిగ్గా తీసి పారేసింది భానుమతి.

"మా వంశానికేమే... మా వంశాన్ని వేలెత్తి చూపెట్టే దానివయ్యావటే? మీలాగ ఉడతలూ, కుందేళ్లూ పట్టే వంశం కాదే మాది...!"

"మా వంశాన్ని అన్నావంటే అసలు వూరుకోను. మీదే ఉడతలూ, దొంగకోళ్లూ పట్టే వంశం. అసలు మీ వంశమే దొంగ వంశం, మీ వంశ అంశే పిల్లవాడికొచ్చింది"

"ఎహై... రామయణంలో పిడకలవేట మాదిరిగా మధ్యలో మీ గోలేంది? ముందు ఈ వ్యవహారం తేల్చండి" అన్నాడు తనో వ్యవహారకర్తగా భావించే సుబ్బన్న అప్పుడే వచ్చి.

"తేల్చేది ఏంది మామా... పిల్లోడు దొంగతనం చేశాడు"

"వేలెడంతలేదు, దొంగతనానికి పాల్పడ్డాడు! మొక్కప్పుడే వంగకపోతే, రేపు మాను అయిన తర్వాత వంగుతాడంట్రా? ఇంకా నాలుగు తగిలియ్యరా సరసంగా"

"బాగు చెప్పొచ్చావులే పెద్దమనిషివి! ఇంక రాలేదు ఏందా అనుకుంటున్నా! నారదుడివి! పుండులేని కాడ పుండు పెట్టే రకానివి నువ్వు! అదేదో నీ కొడుకులకు తగిలియ్యకపోయావ్! లోకుల సొమ్ము తీసుకుని, ఎగేసే రకాలు నీ కొడుకులు. సొమ్ము ఎగేస్తే ఒకటీ, దొంగతనం చేస్తే ఒకటీనా? ఏదైనా పరుల సొమ్మేగా!" కోప్పడింది భానుమతి.

"అది కాదమ్మాయి! నేను చిన్నప్పుడు ఇట్నే ఇంట్లో కానీ దొంగతనం చేస్తే మా అయ్య నా తోలు తీసాడు. అంతే... ఇక దొంగతనం అంటే ఏందో తెలియదనుకో!" అన్నాడు ఆయన.

"ఓరేయ్... డబ్బుకు కటకటగా వుంది. మన వాణ్ని బేంక్ మీదకు వదిల్తే బాగుండదనిపిస్తుందే!" అన్నాడు ఒకడు చతురాడుతూ.

ఆ పసివాణ్ని వాళ్ల నాన్న శారీరకంగా హింసిస్తుంటే, వచ్చిన వాళ్లు ఎగతాళి చేస్తూ, జోకులు వేస్తూ మానసికంగా హింసిస్తున్నారు.

"అయితే దొంగతనం ఎందుకు చేశాడంటావు?" అడిగారు ఎవరో.

"ఎందుకేందీ, తింటానికి!" ఆ మాట చెప్పడానికి ఆయన ఏమీ సిగ్గుపడలేదు.

"అదికాదురా... పిల్లోడికి కడుపునిండా తిండి పెడితే ఆ పని ఎందుకు చేస్తాడ్రా? నువ్వు హోటలుకు పోతే పాతిక రూపాయలకు తక్కువ కాకుండా మెక్కుతావే! పసి బిడ్డ కూడా అలాంటి వాడే అనుకోవచ్చుగా! బళ్లో తోటి పిల్లోళ్లు కొనుక్కుంటుంటే, వాడు నోరు తెరుచుకుని చూస్తూవుండాలా? ఏం, పదిరూపాయలు ఇస్తే చస్తా" అన్నాడు వచ్చిన వాళ్లలో మరొకడు.

❋ ❋ ❋

ఇంకొకడు వాళ్ల పిల్లవాణ్ని పశువును కొట్టినట్లు చర్నాకోలు తీసుకుని బాదిపారేస్తున్నాడు.

"ఎందుకు కొడుతున్నావు?"అడిగాను.

"పిల్లవాడు తప్పు చేశాడు" సమాధానం.

పిల్లలు ఎలాంటి తప్పులు చేస్తారు? దోపిడీలు చేస్తారా, దొమ్మీలు చేస్తారా? హత్యాలు చేస్తారా? తప్పులంటే ఏమిటి? చేసే ఆ తప్పులేవో పెద్దలు చేస్తారు తప్ప, పిల్లలు ఎలాంటి తప్పూచేయరు.

ఒక తల్లి ఏదో సరుకు కోసం షాపుకెళ్తోంది. మూడేళ్ల పసిపాప తనూ వస్తానని తల్లి వెంటపడుతోంది. ఆ తల్లి బిడ్డని వంగితీసి దభీదభీమని పిడిగుద్దులు గుద్దుతూ విసిరి కొట్టింది. మూడేళ్ల బిడ్డ అలా దెబ్బలు తిందంటే ఎంత దుర్మార్గం! ఎంత ఘోరం! ఎంత కిరాతకం!

మావూరి వాడు ఒకడు లండన్‌లో వున్నాడు. వాడికి ఇద్దరు చిన్న పిల్లలు. ఈ పిల్లల తల్లి గృహిణి. ఒకరోజు ఎందుకో ఆ ఇల్లాలు పిల్లల్ని కొట్టి స్కూలుకు పంపింది. ఆ పిల్లల వాలకాన్ని చూసో, వాళ్ల కన్నీటి చారికల్ని చూసో, వాళ్ల మూడ్‌ని గమనించో టీచర్లు విషయం తెలుసుకున్నారు. పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. పోలీసులు ఆ గృహిణి ఇంటికి వచ్చి, ఎంక్వయిరీ చేసి కేసుఫైల్ చేశారు. ఆ తల్లి చేసిన తప్పును కోర్టు ప్రథమతప్పు కింద మన్నించింది. ఎలాంటి శిక్షనూ విధించలేదు.

మన దేశంలోనూ బాలలకు హక్కులున్నాయి. రక్షణ పొందే హక్కు పౌష్ఠికాహారాన్ని తీసుకునే హక్కు, స్వేచ్ఛగా పెరిగే హక్కు ఇలా చాలా... అన్ని చట్టాలూ కాగితాలకే పరిమితం!

పిల్లల్ని తిట్టకూడదు, కొట్టకూడదు అనే స్పృహ మన సమాజంలో ఇంకా తల్లిదండ్రులకు ఏర్పడలేదు. పిల్లల హృదయం పువ్వులా సున్నితమైనది. సుకుమారమైన ఆ సున్నిత హృదయాల్ని , ఆ లేత మనసుల్ని గాయపరిచే హక్కు, కించపరిచే అధికారం ఎవరికీ లేదు. ✪

సీరియల్

గొల్లపూడి నారాయణరావు



(గతవారం)

గ్రామంలో రజాకార్ల దౌర్జన్యం చెలరేగిపోతోందంటూ బ్రహ్మారెడ్డి వాపోతాడు. ఛోటామియా శవం తన ఇంట్లో దొరికిందని తెలుసుకుని ప్రతాప్‌రెడ్డి ఆశ్చర్యచకితుడౌతాడు. ఇకనుంచి తమ గ్రామస్థులకు ఎలాంటిబాధలూ ఉండబోవని బ్రహ్మారెడ్డికి ధైర్యం చెబుతాడు ప్రతాప్‌రెడ్డి.

47వ భాగం

అందరూ తిరిగి ఎప్పటి స్థలంలోనే గుడ్డిదీపం ముందు కూర్చున్నారు.

"నాయనా మీరు అన్నం వండుకోరూ?" అనడిగాడు బ్రహ్మారెడ్డి.

ప్రతాప్‌రెడ్డి నవ్వాడు. "అన్నం వండుకోవడం ఎట్లా సాధ్యమవుతుంది. బ్రహ్మారెడ్డి మామయ్యా? బియ్యం కావాలి. కుండలు, చట్లు కావాలి. కూరానారా కావాలి. ఇవన్నీ మాకెలా వస్తాయి? అదీగాక ఇవ్వాళ ఈ కొండమీద ఉంటే, రేవు ఇంకొక కొండమీదికి పోయి ఉండవలసివస్తుంది. ఈ కుండలూ, చట్లూ సరంజామా అంతా అటూ ఇటూ మోసుకుని పోతూండడం మహాకష్టం" అన్నాడు.

బ్రహ్మారెడ్డిగూడా నవ్వాడు. "బాగుంది నాయనా ఆ కాస్త కష్టానికి చూసుకుంటే ఎప్పుడూ మీరు ఈ అడవిపండ్లు తిని బతకవలసిందే గదా?" అన్నాడు.

"అలవాటు పడిపోయాం. అన్నంకంటే మాకు ఇదే హాయి అనిపిస్తుంది" అన్నాడు ప్రతాప్‌రెడ్డి.

ఈ విధమైన సంభాషణ కాస్సేపు సాగింది చివరికి బ్రహ్మారెడ్డి "ఇక ఇంటికి ఎల్తాం నాయనా" అన్నాడు.

"ఇంత చీకటిలో ఎట్లా వెళ్తారు?" అన్నాడు ప్రతాప్.

"వెళ్లాలి నాయనా, తెల్లారేపాటికల్లా మేం ఊళ్లో ఉన్నట్టుగానే కనిపించాలి. లేకపోతే పటేలు అనుమానిస్తాడు" అన్నాడు బ్రహ్మారెడ్డి.

తర్వాత యాదవరెడ్డి మొదలయినవారంతా చెప్పి చూశాడు. బ్రహ్మారెడ్డి, పెంటయ్యలిద్దరూ అప్పుడే బయల్దేరి వెళ్తామని పట్టుబట్టారు. చివరికి ప్రయాణమయ్యారు. వారిద్దరినీ అడవి దాటేదకా సాగనంపి రావడానికి యాదవరెడ్డి, మల్లారెడ్డిలిద్దరూ బయల్దేరారు.

❐❐❐

మరునాడు సాయంత్రం బారెడు పొద్దుంది. అప్పుడే మిల్టరీ, రజాకార్లతో కలిసి పటేలు ఇంటికొచ్చాడు. ఆరుబయటనున్న మంచంపై అలసటతో కూలబడ్డాడు. మిగతావారంతా ఎక్కడివారక్కడ నిట్టూర్పులిడుస్తూ కూర్చున్నారు. హవల్దారు మాత్రం ఆరాం కుర్చీలో పడుకున్నాడు.

అతడి చూపులు సరిగ్గా ఎదురుగనున్న పందిరిపై పడ్డాయి. పందిరి గుంజకు ఉన్న సంగం జెండా ఎర్రని రంగుతో కొట్టవచ్చినట్లు కనిపించింది. ఉలిక్కిపడిలేచి కూర్చున్నాడు.

"అరె సంగం జెండా ఇక్కడ్కి ఎట్లా వచ్చినది?" అన్నాడు. జెండావైపుకు వెర్రివానిలా చూస్తున్నాడు.

మిగతావారి చూపులు జెండా వైపుకు మళ్లాయ్? "అరె అల్లా" అంటూ తమ తమ ఆశ్చర్యాలను వ్యక్తపరిచారు.

హవల్దారు సెంట్రీ సిపాయిని పిలిచాడు. "సంగం జెండా ఎవరు కట్టినరు?" అనడిగాడు.

సెంట్రీ సిపాయి కూడా జెండా పందిరికి ఉన్న విషయం అప్పుడే చూసి తెలుసుకున్నాడు. జెండా వైపుకు వెర్రి పట్టినట్లుగా చూశాడు. "నాకు తెల్వదు సాబ్! నేను డ్యూటీలోకి ఇప్పుడే వచ్చాను" అన్నాడు.

హవల్దారు సెంట్రీ సిపాయిలందర్నీ పిలిచాడు. అందరూ తమకు తెలియదని జవాబులిచ్చారు. హవల్దారు మండిపడ్డాడు. "మీకి తెల్వకుండా ఇక్కడా ఎవరు కట్టిపోయినరు?" అని గద్దించి అడిగాడు. సెంట్రీ సిపాయిలందరూ తలొంచుకుని నిలబడ్డాడు. హవల్దారు ఆరుగురు సెంట్రీ సిపాయిలకు ఆరు ఇసుక బస్తాలు తెప్పించి వారి వెన్నులపై వేయించి, ఇంట్లోకీబయటికీ పదిసార్లు మోయించాడు.

తర్వాత హవల్దారు జెండా విప్పివేయండని ఆజ్ఞాపించాడు. సిపాయిలు జెండాను విప్పుకొచ్చి హవల్దారు ముందు పెట్టారు. హవల్దారు జెండావైపుకు పరీక్షగా చూశాడు. జెండాకు కాగితం ఒకటి దారంతోగుచ్చి ఉండటం కనిపించింది. కాగితాన్ని విప్పి చదివాడు. మరుక్షణమే అతడు అధోముఖుడై తీవ్రమైన ఆలోచనలో పడిపోయాడు.

అది చూసి బడేమియా దగ్గరికొచ్చాడు. "ఉత్తరంలో ఏం మత్‌లబ్ ఉంది సాబ్" అనడిగాడు.

హవల్దారు మాట్లాడకుండానే చేతిలోనున్న ఉత్తరం బడేమియా చేతికి అందించాడు. బడేమియా దానినందుకుని చదివాడు. మరుక్షణమే అతడి ముఖం మాడిపోయింది. బట్టనెత్తిని బరబర గీక్కున్నాడు.

అది చూసి పటేలు "ఉత్తరంలో ఏముంది బడేమియాగారూ?" అనడిగాడు.

బడేమియా సమాధానం ఇవ్వలేదు. ఉత్తరం పటేలు చేతికందించాడు. పటేలు ఉత్తరాన్ని చదువుకున్నాడు. వెంటనే అతడి చేతులు వణికాయి. ఉత్తరం జారి కింద పడింది.

నిలువుగుడ్లు వేసి చూస్తున్నాడు.

హావల్దారు పకపకా నవ్వాడు. "పిర్కీ మన్సుల్" అన్నాడు.

"ప్రతాప్‌రెడ్డి ఈ రాత్రికిక్కడకు వస్తాడట" అన్నాడు పటేలు వణుకుతూ. హావల్దార్ గంభీరంగా కూర్చున్నాడు. "భయం ఎందుకూ? మేం ఉన్నాం. ప్రతాప్‌రెడ్డికి పట్కుంటాం" అన్నాడు.

"సంగం వాళ్లు ఎంతమంది వస్తారో" అన్నాడు పటేలు.

"ఎంతమంది వచ్చినా మేం పట్కుంటాం" అన్నాడు హావల్దార్.

పటేలు గుండెలు అతివేగంగా కొట్టుకుంటున్నాయి. కాలుగాలిన పిల్లిమాదిరి ఆవరణలో కలియదిరుగుతున్నాడు. బడేమియా, మిగతా రజాకారులందరూ ఎక్కడివారక్కడే ముఖాలు వేలాడేసి కూర్చున్నారు.

హావల్దారు సిపాయిలందర్నీ ఒక్కచోట నిలబెట్టాడు. పావుగంటసేపు ఏమేమో బోధించాడు. చివరికి పొద్దుగూకింది. కనుచీకటి పడేసరికల్లా భోజనాలు ముగించుకుని అందరూ సాయుధులై బయల్దేరారు.

ఆ సమయానికల్లా పటేలు ముఖం తప్పించాడు. మిగతా వారందరూ ఊరి వెలుపలి చింతల తోపులోకి వెళ్లి మాటుకాశారు.

రాత్రియామం గడిచిపోయింది. చింతల తోపులో గాఢాంధకారమయిన కటికచీకటి కమ్ముకుంది. కన్ను పొడుచుకుని చూసినా ఏమీ కనిపించడంలేదు. ఆ ప్రదేశమంతా కాటుకమయంగా కనిపిస్తోంది. అక్కడక్కడ మిణుగురు పురుగులు మాత్రం కనిపిస్తున్నాయి. సమీపంలోని తుమ్మల బిళ్లలో నుండి వస్తున్న కీచురాళ్ల ధ్వనికి చెవులు దిబ్బళ్లు వేస్తున్నాయి. కదిలినప్పుడల్లా సిరిపాదల ముళ్లు దేహాలలో చీరుకుపోతున్నాయి. పాడుబడిన పాత బావిలో మాటుకాసిన వారంతా చెవులు రిక్కించి వింటున్నారు.

సూటిగా పడమటి దిక్కునుంచి చేలైటు కాంతివచ్చి వారిపై పడింది. వారందరి కళ్లు ఒక్కసారిగా జిగేల్మంటున్నాయి. మరుక్షణంలోనే ఆ లైటు ఆరిపోయింది. తిరిగి ఆ ప్రదేశమంతా గాఢాంధకార మయమయింది. వెంటనే హావల్దారు లేచి నిలబడ్డాడు. అతడి చేతిలోనున్న లైటును ఇంతకు ముందు లైటు వేసిన దిక్కుకు సూటిగా వెలిగించి చూశాడు. చింతల తోపుకు సమీపంలోనే తెల్లని గుడ్డలతో ఒక ఆకారం కనిపించింది. ఆ ఆకారాన్ని అందరూ చూశారు.

"ప్రతాప్‌రెడ్డి ఒక్కడే వచ్చినడు" అంటూ మిల్టరీ, రజాకార్లు అందరూ గుసగుసలు పోతున్నారు. హావల్దారు "ఆ ఆకారాన్ని పట్టుకోండి" అని ఆజ్ఞాపించాడు.

మరుక్షణమే సిపాయిలూ, రజాకార్లు పాడుబడ్డ బావిలో నుండి వెలికి వచ్చారు. అందరి చేతుల్లో చేలైట్లు వెలిగినయి. తెల్లని ఆకారానికి నాల్గువైపుల నుండి కమ్ముకున్నారు. ఆ నిశ్శబ్ద వాతావరణంలో మిల్టరీ బూట్ల టకటక ధ్వనులు విపరీతంగా వినవస్తున్నాయి.



తెల్లని ఆకారం మాత్రం ఉన్నచోటు నుండి కదలనేలేదు. ఆ ఆకారాన్ని సమీపిస్తున్న కొద్దీ సిపాయిలకు, రజాకార్లకు గుండెలు వేగంగా కొట్టుకుంటు న్నాయి. హావల్దారు హృదయం మాత్రం సంతోష పడింది. ప్రతాప్‌రెడ్డి దొరికి నట్టుగానే భావించాడు. చేలైటు తెల్లని ఆకారం పైకి ప్రసరింపజేస్తూ, ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వస్తున్నారు.

అందరూ ఆ ఆకారాన్ని సమీపించారు. మరుక్షణమే తెల్లమొగాలు వేశారు. ఆ ఆకారం మనిషి కాదని, తెల్లని గుడ్డలతో చేసిన బొమ్మని తేలిపోయింది.

హావల్దారు రోషంతో వేడినిట్టూర్పులు వదిలాడు. "ప్రతాప్‌రెడ్డి ఎంత ధోఖా ఇచ్చినాడు?" అన్నాడు. మిగతావారందరూ నోళ్లు తెరుచుకుని గుడ్డబొమ్మవైపుకే చూస్తున్నారు. అంతలో అర్థఫర్లాంగు దూరంలో నుండి లైటు కాంతి వచ్చి వారిమీద పడింది. అందరూ ఉలికిపాటుతో ఆ వైపుకు చూశారు. తమ చేతుల్లో ఉన్న లైట్లను వెలిగించారు. ఈ సారి సిపాయి దుస్తుల్లో ఉన్న వ్యక్తి కనిపించాడు. అదిచూసి హావల్దారు ''పకడో ప్రతాపరెడ్డికో'' అనరిచాడు. సిపాయిలందరూ అటువైపుకు పరుగులెత్తారు. వారివెనుక హావల్దారు, బడేమియాలు గూడా పరుగులెత్తారు. కానీ ఆ ప్రదేశంలో వారికి మనిషి ఆకారమే కనిపించలేదు.

హావల్దారు ఆశ్చర్యపడ్డాడు. దిక్కులుచూస్తూ నిలబడ్డాడు. "ప్రతాప్‌రెడ్డి ఎంత చలాకీ ఉన్నడయ్యా? లైటువేస్తడు... మన్నీదొరకడు" అన్నాడు.

"లైట్ వెల్గించడం అదీ చూస్తే మామూల్ మన్నీ పనికాదనిపిస్తాది" అన్నాడు బడేమియా.

"మన్షీకాక మరి హేమ్టి బడేమియాసాబ్" అనడిగాడు హావల్దారు.

"సైతాన్ అని మా ఉద్దేశం" అన్నాడు బడేమియా.

"సైతాన్ లైటు వేస్తది" అడిగాడు హావల్దార్.

"జిన్నాత్ చేతిలో లైటు ఉందిసాబ్" అన్నాడు బడేమియా.

హావల్దారు పకపకా నవ్వాడు. "నీవు హేం మన్నీ ఉండావయా బడేమియా సాబ్" అన్నాడు. అంతలోనే తిరిగి లైటు కాంతి వచ్చి వారిమీద పడింది. అందరూ ఆ వైపుకు చూశారు. అందరూ ఆ వైపుకు లైట్లువేశారు. ఈ సారి స్పష్టంగా మనిషి కనిపించాడు. "సిపాయ్యోం నేనే ప్రతాప్‌రెడ్డిని రండి" అన్నమాటలు వినిపించాయి.

హావల్దారు తన వారందరినీ హెచ్చరించాడు. "ఆగె బడో ప్రతాప్‌రెడ్డికి పకడో అనరిచాడు. వెంటనే సిపాయిలు, రజాకార్లు అటువైపుకు పరుగులెత్తారు. తీరా ఆ స్థలం చేరుకునేసరికి ఎవరూ కనిపించలేదు. కానీ ఇంకోవైపునుండి లైటుకాంతి వచ్చిపడింది. అందరూ తిరిగి అటువైపుకు పరుగులెత్తారు.

అలా వారు పూరిముందు నల్లచేలను దాటి, పుల్ల సవళ్ల బీళ్లలోకి ప్రవేశించారు. బీళ్లనిండ ఈతబొత్తలు, కలేకంపలు, బలుసుపొదలు, విరివిగా ఉన్నాయి. అయినప్పటికీ సిపాయిలు, రజాకార్లు ముందుకు తరుముకుని వెళ్తూనే ఉన్నారు. లైటుకాంతి వారిమీద పడ్తూ అదృశ్యమవుతూనే ఉంది.

''సిపాయ్యోం, ఈసారి మాత్రం ఇక్కడనుండి కదలను ధైర్యం ఉంటే పట్టుకోండి" అన్న మాటలు వినిపించాయి. మరుక్షణమే సిపాయిలు రజాకార్లు ఒక్కసారిగా ముందుకురికారు. ఆ మరుక్షణమే సమీపంలో ఉన్న దొంగ బుదుగులో దిగబడిపోయారు. అందరూ హాహాకారాలు కావించారు. ఒకరినొకరు పట్టుకొనబోయి మరింత లోతుకు కూరుకునిపోతున్నారు. చేతుల్లో ఉన్న తుపాకీలనిండా మట్టిపులుముకుపోతోంది.

ఇంతలోనే సంగం వాళ్లు వచ్చి దొంగబుదుగు చుట్టూరా నిల్చున్నారు. వారందరిచేతుల్లోనూ చేతిలైట్లు వెలుగుతున్నాయి. అందరి భుజాలపై బందూఖులు మెరుస్తున్నాయి. ప్రతాప్‌రెడ్డి మాత్రం దొంగబుదుగు అంచుకువచ్చి నిలబడ్డాడు.

''సిపాయ్యోం మీ చేతుల్లోని, ఆయుధాలన్నీ బయటికి విసిరివేయండి" అన్నాడు.

బురదలో కూరుకుని పోతున్న సిపాయిలు రజాకార్లు అతని మాటలు విన్నారు. ఒకరిమొహం ఒకరు చూసుకున్నారు. ఎవరూ మాట్లాడలేదు.

ప్రతాప్‌రెడ్డి వారివైపుకు తీక్షణంగా చూస్తూ "మీరు ప్రాణాలతో బయటపడాలంటే మాత్రం బందూఖులన్నీ బయటికి విసరండి" అంటూ గర్జించాడు.

(ఇంకా వుంది)

క్యాంపస్ ఛాట్



ట్రీట్‌మెంట్...

కె శివలీల

"హాయ్ ఎలా ఉన్నావ్... మాట్లాడట్లేదేంటీ... బిజీనా..."

"ఏదో కొంచెం... ఓ ఫైవ్ మినిట్స్ తర్వాత ఫోన్ చేయవా ప్లీజ్..."నిర్లక్ష్యమో, అభ్యర్థనో అర్థం చేసుకోవడం కష్టమే.

ఐదునిముషాల తర్వాత...

''ఫైవ్ మినిట్స్ తర్వాత చేయమన్నావ్‌గా...ఏంటీమధ్య మరీ బిజీగా....."

''అరె... అలా అన్నానా? ఓ ఆఫన్‌అవర్‌తర్వాత చేయవా..." ఆమె మాటల్ని అడ్డుకుంటూ అన్నాడతను.

"ఏంటీ ట్రిక్సా? మాట్లాడాలనుంటే ఇప్పుడే మాట్లాడు, లేకపోతే లేదు..." సీరియస్సయిందా అమ్మాయి.

నెక్ట్స్ స్టెప్పేంటి? అతను మాట్లాడతాడు కాబోలు... అనుకుంటున్నారు కదూ... అదేంకాదు... "సరే బై" అన్నాడు. ఆమె మరోమాట మాట్లాడేంతలో... బీప్‌సౌండ్ వినిపించింది ఫోన్ కట్టయిందన్న సూచనగా. అవాక్కవ్వడం ఆమె వంతయింది. ఓ అపరిచితవ్యక్తిలా ప్రవర్తిస్తున్న అతను... ఆమెకు క్లాస్‌మేట్. అంతేకాదు వారిద్దరూ స్నేహితులు కూడా. స్నేహితులు ఇంత మెకానికల్‌గా ఉంటారా? ఇంతకీ ఇది నిజమేనా? అని సందేహిస్తున్నారా? ఇంకొందరికి ఎదురైన సంఘటనలు చదివితే మీరే 'నిస్సందేహంగా' అని మీ సందేహాన్ని క్లారిఫై చేసుకుంటారు మరి...

మీ స్నేహితుల్లో ఎవరికైనా హెల్త్ బాగాలేదంటే మీరెలా ఫీలవుతారు. 'అయ్యో... ఇప్పుడెలా ఉంది. తగ్గిందా... హాస్పిటల్‌కెళుతున్నావా?' అచ్చుగుద్దినట్టు ఇలాకాకపోయినా... ఇంచుమించు ఇదేవిధంగా కదూ. "నాకు ఫీవరొచ్చినప్పుడు నా ఫ్రెండ్ శివాజీ రియాక్షనే వేరు" అంటోంది దీప్తి. "ఎక్కువగా ఫీలయ్యాడా? అంత థిక్ ఫ్రెండా...?" నేనూ అదే అడిగా... "అది నిర్ధారించాల్సింది మీరే?" అని సమాధానమిచ్చిందా అమ్మాయి. ఎలా అనుకుంటున్నారా? అతని రెస్పాన్స్ విన్నారంటే సరి... ఇంతకీ అతనెలా రెస్పాండయ్యాడు? దీప్తినే అడుగుదాం...

''అసలు ఫీవరెందుకొస్తుంది. దోమకుట్టడం వల్లనా? లేదా లివర్‌కేదైనా ఇన్‌ఫెక్షన్ అయినందుకా? ఇదీ శివాజీ రియాక్షన్. అసలితను మనిషేనా? ఒకపక్క జ్వరంతో చస్తుంటే... ఫీవర్ ఎందుకొస్తుందో వివరించాలా? 'ఏమో నాకు తెలీదు...' అన్నాన్నేను అసహనంగా. సైన్సు స్టూడెంట్‌నంటూ పెద్దబిల్డప్స్ ఇస్తావ్? అసలేం తెలుసు నీకు? నువ్వింతకీ సైన్సు స్టూడెంట్‌వేనా? అతని స్వరంలో వెటకారం. 'నేను సైన్సు స్టూడెంట్‌నో, కాదో తెలుసుకోవడానికే ఫోన్ చేశావా? అయినా ప్రస్తుతం నీతో వాదించే ఓపికా, శక్తీ నాకు లేవు' అన్నాన్నేను. అంత తేలికగా ఓటమిని అంగీకరించే మనస్థత్వం కాకపోయినా ఆ సమయంలో నేనది మాట్లాడ్డమే ఎక్కువ. ఆతృతగా క్షేమసమాచారాలు అడగకున్నా, ఇప్పుడెలా ఉన్నావ్ అనైనా అంటాడనుకున్నాను. అదీ అత్యాశే అయింది. అతని మెంటాలిటీ తెలిసినా, అతని రియాక్షన్ విన్న నేను షాకయ్యాను" అని చెబుతోంది దీప్తి. నిజంగా ఇలాంటి వాళ్లుంటారా? ''అక్షరాలా ఉంటారు, వారికి ట్రీట్‌మెంటూ ఉంది" అని చెబుతోంది సాత్విక.

"కార్తీక్‌తో బయటికెళ్లడం నాకు నచ్చదు. ఎగ్జామ్స్ పేరుతో తప్పించుకోవాలని చూశాను. వర్కవుట్ కాలేదు. అతను కోఠిలో బుక్స్ కొనుక్కోవాలిట. ఒక్కడే వెళ్లొచ్చుగా...! పోనీ అతనికి ఫోన్‌చేసి రాలేనని చెబితే... బెటర్! అతను లిఫ్ట్ చేయట్లేదే... షిట్! ఆ రాత్రంతా ఒకటే టెన్షన్. తెల్లారింది. రెడీ అవ్వడమా, వద్దా అనుకుంటూనే రెడీ అయ్యాను. అతను చెప్పిన సమయం దాటిపోయింది. గంటలు గడుస్తూనే ఉన్నాయి. అతని నుంచి కాల్ రాలేదు. నేను చేద్దామన్నా స్విచ్చాఫ్... ఛీట్ చేశాడని అర్థమైంది. ఇడియట్! ఈ మాత్రందానికి నన్నెంత టెన్షన్ పెట్టాడు. వీడి గురించే ఆలోచిస్తూ సన్‌డేను సరిగ్గా ఎంజాయ్ చేయలేకపోయాను. కసిగా తిట్టుకున్నాను. అతను మళ్లీ ఫోన్ చేయనేలేదు. కాలేజీలోనూ తప్పించుకు తిరిగేవాడు. అలాగే ఓ ఆర్నెల్లు గడిచాయి. ఓ రోజు... నా మొబైల్‌రింగవుతోంది. లిఫ్ట్‌చేసేంతలో ఆగిపోయింది. అది కార్తీక్ నెంబర్. వీడి మొహానికి మిస్డ్‌కాల్స్ ఒక్కటే తక్కువ. వీడికి కాల్‌చేయడమంటే...

టెన్షన్‌ను కొని తెచ్చుకోవడమే... అనుకుంటుండగానే మళ్లీ ఫోన్ రింగయింది. 'హాయ్ కార్తీక్...' మనసులో అతనిపై ఎంతకోపమున్నా పైకి నవ్వుతూ పలకరించాను. 'హాయ్... ఎలా ఉన్నావ్...' అవతల్నించి కార్తీక్ స్వరం. 'మెట్లమీంచి జారిపడ్డాను. కాలుకు దెబ్బతగిలింది. ఇంట్లో రెస్ట్‌తీసుకుంటున్నా' నీరసంగా జవాబిచ్చాను. 'నీ గైర్‌హాజర్‌కు కారణమిదా...సరే గానీ. నిన్ను చూడాలనుందే... ఒక్కసారి కలవొచ్చుకదా. పోనీ మీ ఇంటికిరానా?....'వాడిగోల వాడిదే. 'కనీసం ఎలా ఉన్నావ్ అనైనా అడగలేదు. వీడి కడుపుమండా...' కసిగా తిట్టుకున్నాను. వీడిపై రెవెంజ్ తీర్చుకోవడానికిదే సరైన సమయం... 'అవును కార్తీక్... నాకూ నిన్ను చూడాలనుంది. మనం మాట్లాడుకుని ఆర్నెల్లవుతోంది తెలుసా. నువ్వు అవినాష్ వాళ్లింటికొచ్చెయ్. నేనూ పదినిముషాల్లో అక్కడుంటాను'నమ్మబలికాను. సెల్ సైలెంట్ మోడ్‌లో పెట్టేశాను. ఎఫ్ఎం వింటూ టైంపాస్ చేశాను. మధ్యాహ్నం ఒంటిగంటకు అవినాష్‌కు ఫోన్ చేశాను. 'నేనుచెప్పేది జాగ్రత్తగా విను. నా పేరు బయటికి పిలవకు. యస్ ఆర్ నో ఇవే చెప్పు' అన్నాను. 'కార్తీక్ వచ్చాడా... నా గురించి అడిగాడా...' నా ప్రశ్నకు 'యస్' అన్నదే అతని సమాధానం. 'నేను ట్రాఫిక్‌జామ్‌లో ఉన్నాననీ, ఇంకో అరగంటలో వస్తాననీ చెప్పు' అని ఫోన్ పెట్టేశాను. ఈ దెబ్బతో వీడికి రోజంతా వేస్ట్... తిక్క కుదిరింది వెధవకు... అనుకుంటూ లంచ్ చేసి, నిద్రపోయాను. దాదాపు ఐదుగంటలకు లేచాను. దాదాపు ఇరవై మిస్డ్‌కాల్స్. చూస్తే కార్తీక్ నెంబర్... హమ్మయ్య ఇన్నిసార్లుచేశాడంటే... నా శ్రమ ఫలించినట్లే.. అదిగో మళ్లీ రింగవుతోంది. లిఫ్ట్ చేశాను. "అయ్యో... ఏం చేయనురా... నేను అవినాష్ ఇంటివైపు వస్తుండగా... మా మామయ్య కన్పించాడు. అర్జంటుపనుందంటూ నన్ను కార్లో తీసుకొచ్చేశాడు. నాకూ నిన్ను చూడాలని చాలాచాలా అన్పిస్తోంది తెలుసా. ఏంటీ ఇంకా అక్కడే ఉన్నావా? సారీ యార్... సరేగానీ, మళ్లీ ఎప్పుడు కలుద్దాం... నీకెప్పుడు వీలైతే అప్పుడు అవినాష్ వాళ్లింటికొచ్చి ఫోన్‌చేయ్... ఓ అరగంటలో అక్కడికి నేనొచ్చేస్తా. ఓకే బై... రియల్లీ ఐ మిస్ యూ'అని ఫోన్ పెట్టేశాను. అంతే! ఆ తర్వాత అతనెప్పుడూ ఫోన్ చేయలేదు. నేనూ పెద్దగా పట్టించుకోలేదు. ఇలాంటి మెకానికల్ మనుష్యులకు ట్రీట్‌మెంటూ మెకానికల్‌గానే ఉండాలి. తప్పదు!" అని చెబుతోంది సాత్విక... కాదంటారా?

సినిమా కబుర్లు

చందు

సినీనటి

తెలంగాణా శకుంతల

చెప్తోన్న కబుర్లు...

మాండలికం ఇంటి పేరుగా...

నేను నాటకరంగంలోకి వచ్చే సమయానికి తెలంగాణా ప్రాంతంలో నాటక పరిషత్తులు లేవు. ఎప్పుడూ విజయవాడ, రాజమండ్రి, వైజాగ్, కాకినాడకు చెందిన నాటక పరిషత్తుల్లోనే నటించేదాన్ని. అందుకే సినిమాల్లో తప్ప బయట మాట్లాడేటప్పుడు ఆంధ్ర యాసే వస్తుంది. తెలంగాణా కళాకారులు ఆంధ్రాలో ఉన్న నాటక పరిషత్తుల్లో నాటకాలాడేవారు. తెలంగాణాలోనూ నాటక పరిషత్తులు ఎందుకు పెట్టకూడదు? అనుకుని ఇక్కడి ఆర్టిస్టులు పరిషత్తుల ఆవిర్భావానికి పూనుకున్నారు. నేను రంగ స్థలంలోకి వచ్చిన దాదాపు పదేళ్లకు తెలంగాణా నాటక పరిషత్తులొచ్చాయి. తెలంగాణా మాండలికంలో తమ నాటకాలు ఉంటే బాగుంటుందని ఇక్కడి రచయితలు ఆ దిశగా రాయడం మొదలుపెట్టారు. దీంతో నాటకాలకోసం తెలంగాణా మాండలికం నేర్చుకోవాల్సి వచ్చింది. హైదరాబాద్‌లో ఉండడం కారణంగా ఈ మాండలికం తొందరగా అబ్బిందనుకోండి. మొదటి రెండు నాటకాల్లో తెలంగాణా మాండలికానికి జనాలు చప్పట్లు కోట్టేసరికి... మన వాయిస్‌కి తెలంగాణా మాండలికం బాగా సరిపోయిందన్న అభిప్రాయానికి వచ్చాను. దాంతో ఈ యాసలో స్పెషలైజేషన్ చేశాను, అంటే పెద్ద కసరత్తేమీ చేయలేదు. కూరగాయల బండి దగ్గర, కొళాయిలదగ్గర నలుగురు కలిసినప్పుడు ఎలా మాట్లాడతారో గమనించేదాన్ని. అనుకోకుండా 'నువ్వు-నేను'లో ఓల్డ్ సిటీ దగ్గర పాలమ్ముకునే పక్కా నాటు తెలంగాణా పాత్ర లభించింది. అక్కడినుంచి వరసగా ఆ పాత్రల్లోనే ఎక్కువగా నటిస్తూ వచ్చాను. దీంతో 'తెలంగాణా' శకుంతల అని పిలవడం మొదలుపెట్టారు. 'షావుకారు' సినిమా సక్సెస్ అవడంతో జానకి 'షావుకారు' జానకిగా, 'శుభలేఖ' సినిమాతో సుధాకర్ 'శుభలేఖ' సుధాకర్‌గా, 'సాక్షి' సినిమాతో రంగారావుగారు 'సాక్షి' రంగారావుగా ప్రజల నోళ్లలో నిలిచిపోయారు. కాకపోతే మాండలికాన్నే ఇంటి పేరుగా చేనుకుని పిలిపించుకున్న దాన్ని బహుశా నేనే మొదటిదాన్ని అనుకుంట.

'నరసింహ నాయుడు'తో విలనిజం స్టార్ట్...

దర్శకుడు బి. గోపాల్‌గారు ఫోన్ చేసి ఎలా ఉన్నావని అడిగారు. ఇదండీ నా పరిస్థితి అన్నాను. 'నిలబడగలవా?' అనడిగారు. నిలబడగలనని చెప్పాను. 'సోఫాలో కూర్చోగలవా?' అంటే, కూర్చోగలనండి అన్నాను. 'కారు లోంచి ఎక్కినట్టుగానీ, దిగినట్టుగానీ యాక్ట్ చేయగలవా?' అనడిగారు. చేయగలనని చెప్పాను. 'అయితే బండెక్కి వచ్చేయ్. 'నరసింహ నాయుడు'లో క్యారెక్టర్ చేయాలి' అన్నారు. వెంటనే మేనేజర్స్ వచ్చి తీసుకెళ్ళారు. అప్పటికింకా కర్ర సాయంతో నడుస్తున్నాను. యాక్సిడెంట్ జరిగినపుడు నా అసిస్టెంట్ లీల చేతికి ఫ్యాక్చర్ అయింది. ఇప్పుడు నాకు క్యారెక్టర్ వచ్చింది కాబట్టి నేనెళ్లిపోతే దీన్ని ఎవరు చూస్తారు? నన్ను నమ్ముకుని ఉంది కదా! ఇదీ బతకాలి కదా! అని ఆమెనూ వెంటేసుకెళ్లా. వికలాంగులొచ్చారని కామెడీగా మాట్లాడారనుకోండి (నవ్వుతూ). అప్పటివరకు హీరో పక్కనుంటూ చేసిన పాజిటివ్ క్యారెక్టర్లే అన్నీ. కానీ 'నరసింహ నాయుడు'తో విలనిజం స్టార్ట్ అయింది. నేను చేసేది విలన్ పాత్రలే అయినా జనంలోకి వెళ్ళినపుడు నన్నెవ్వరూ విలన్‌గా చూడలేదు. 'సూపర్‌గా చేసినావక్కా', 'చాలా బాగా చేశారండి'... ఇవే విన్నాను తప్ప, ఇలా చేయడంమూలంగా 'చెండాలంగా ఉందండి', 'మీరెందుకిలా చేశారు' లాంటి మాటలు ఎక్కడా వినపడలేదు.

శ్రేయోభిలాషి చెబితే వినాలి కదా!

'నువ్వు-నేను' చిత్రం రెండు రోజుల షూటింగ్ అనంతరం దాసరి నారాయణరావుగారి 'కొండవీటి సింహాసనం' షూటింగ్‌కని వేరే ఊరెళ్ళాను. 'నువ్వు-నేను' ప్రొడక్షన్ వాళ్లు ఫోన్ చేసి 'రేపు షూటింగ్ ఉంది, రావాలి' అని చెప్పారు. 'మరి ఇప్పటికిప్పుడు రమ్మంటే ఎలాగండి? షూటింగ్ వదిలేసి రాలేను కదా' అన్నాను. 'అంటే మీరిప్పుడు రాలేరా' అని అడిగితే రాలేనన్నాను. నా మాటలను వక్రీకరించి దర్శకుడు తేజగారికి చెప్పారు. దీంతో అలాగే ఆమెను తీసేద్దాం అన్నట్లు తేజగారు మాట్లాడారట. అక్కడే ఉన్న తనికెళ్ల భరణిగారు ఇదంతా వింటున్నారు. 25 సంవత్సరాలు రంగస్థలంపై ఉన్నాం కాబట్టి ఆయనకు నేనంటే ఏమిటో తెలుసు. భరణి నాకు ఫోన్ చేసి 'ఏం జరిగింది శకుంతలా?' అనడిగారు. జరిగింది చెప్పాను 'అంతే జరిగిందా?' అని అడిగితే... అంతే జరిగిందని చెప్పాను. ఆయన ఇలా అడిగేసరికి ప్రొడక్షన్‌వారు తేజకు ఇంకోలా చెప్పారన్న విషయం నాకర్థమైంది. 'తేజ నంబరిస్తాను. ఒకసారి ఫోన్ చెయ్యి' అన్నారు. ఏ... ఎందుకండి... అంటే.... 'ఆ క్యారెక్టర్ నువ్వు చేస్తేనే బాగుంటుంది, మంచి పాత్ర శకుంతలా' అని చెప్పారు. ఒక రంగస్థల నటుడిగా, రచయితగా, దర్శకుడిగా ఆ క్యారెక్టర్‌కున్న బలం ఏమిటో ఆయనకు తెలుసు. ఇంతలా నా శ్రేయోభిలాషి చెబుతుంటే వినాలి కదా! వెంటనే తేజగారికి ఫోన్ చేసి పరిస్థితి వివరించాను. 'మీరేదో మాట్లాడారంట కదా!' అన్నారు. నాతో చేయించుకోవాలన్న ఉద్దేశం ఆయనకున్నట్లు నాకనిపించలేదు. దీంతో మంచి క్యారెక్టర్‌ను మిస్ చేసుకోవడం ఎందుకని నేనా క్యారెక్టర్ చేస్తానని మళ్లీ అడిగాను. 'మేం వేరే ఎవరినినైనా ట్రై చేస్తాం. దొరక్కపోతే అప్పుడు ఆలోచిద్దాం' అన్నట్లు చెప్పారు. ఓకె... థ్యాంక్స్ అని ఫోన్ పెట్టేశాను. నా అదృష్టం ఏమిటంటే రెండురోజులు సినిమాకు పనిచేసి ఉన్నా కదా! ఆ సన్నివేశాలనే వేరే ఆర్టిస్టుతో చేయించి రెండింటినీ పోల్చి చూసుకున్నారు. వేరే ఆర్టిస్టుతో సంతృప్తి చెందక మళ్లీ నన్ను అప్రోచ్ అయి నటించమని అడిగితే ఒప్పుకున్నాను. ఆ సినిమా ఎంత సక్సెస్ అయిందో, నా పాత్రకూ అంతే పేరొచ్చింది. ఒక క్యారెక్టర్ వచ్చినట్లే వచ్చి, జారిపోయి మళ్లీ చేతికంది బ్రహ్మాండమైన పేరు తీసుకొస్తే ఎలా ఉంటుందో అనడానికి ఇదో ఉదాహరణ. ఇది చేయకుండా ఉంటే నా పరిస్థితి ఇంకోలా ఉండేదేమో! 'నువ్వు-నేను' తర్వాత ఇంతవరకు తిరిగి చూసుకోలేదు.

(ఇంకా వుంది)

పూలను చేరేది

ఎలాగబ్బా...



హేయ్!
నేనర్రా...తేనెటీగను.
నాకు ఆ పూలల్లో
వున్న మకరందాన్ని
ఒక పట్టు పట్టాలని
వుంది. కాకపోతే
అక్కడికి చేరే దారి
తెలీడంలా!
మీరేమైనా...సాయం
...చేస్తారా. ప్లీజ్!!

జత చేసేద్దాం



చిన్నారులూ... ఇక్కడ రెండు వరుసల్లో పది బొమ్మలున్నాయి కదా. మీరేం చెయ్యాలంటే... సంబంధం వున్న రెండింటిని జత చేయాలి.

మరి ఆలస్యం ఎందుకర్రా! పెన్నో పెన్సిలో తీసుకుని మొదలెట్టండీ....

చిన్నారి చిత్రకారులు

వి.శివయాదవ్,
4వ తరగతి,
సి.పి.ఎస్.,
కనిమెట్ట



ఆర్.
10
జిల్లా ప
దొ

క్రాంతి

హాయ్ ఫ్రెండ్స్! క్రిస్మస్ పండుగ అనగానే మనకు గుర్తొచ్చేది ఏంటి? రంగు రంగుల విద్యుద్దీపాలు, నక్షత్రాలతో మిణుకుమిణుకుమంటూ మెరిసే క్రిస్మస్ చెట్టు. అవునా? మరి ఈ వారం క్రిస్మస్ చెట్టును ఎలా తయారుచేయాలో తెలుసుకుందామా!

ఏమేం కావాలంటే... మందపాటి అట్టముక్క, ఏదైనా ఒక రంగు కాగితం, మెరిసే నక్షత్రాల బొమ్మలు, పెద్ద నక్షత్రం, గమ్, కత్తెర.

ఎలా చేయాలంటే... ముందు అట్టముక్కను గుండ్రంగా కత్తిరించి, శంఖం అంటించాలి. దానిని బాగా ఆరనివ్వాలి. ఈలోగా రంగు కాగితాన్ని తీసుకొని వీ చిన్న చిన్న ముక్కలు (2వ బొమ్మ)గా కత్తిరించాలి. ఈ ముక్కలను ఇందాక కత్తిరించ బొమ్మ) వరుసగా అంటించాలి. ఇలా పై వరకు అంటించుకుంటూ పోవాలి. కింద కాండంలాగా అంటించాలి.

ఇప్పుడు చెట్టు పైన దారం సాయంతో పెద్ద నక్షత్రాన్ని వేలాడదీయండి. మిగి చెట్టు మీద అక్కడక్కడ అంటించండి. కావాలనుకుంటే అక్కడక్కడ కాగితం కూడా అంటించవచ్చు. అంతే... క్రిస్మస్ చెట్టు రెడీ.

దీనిని తయారుచేయడం చాలా తేలిగ్గా వుంది కదూ. మరి మీరు కూడా ఓ క్రిస్మస్ చెట్టును తయారుచేయండి. మీవాళ్లందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తండి. సరేనా.

క్రి

3

చిత్రంలో వి'చిత్రం'



నేస్తాలూ...పైబొమ్మను చూస్తే మీకేమనిపిస్తోంది? ఏదో ఒక పాడుపడిన బంగ్లాలోంచి ప్రకృతి దృశ్యాలు కనిపిస్తున్నట్టున్నాయికదూ. ఇంకా ఏం అనిపిస్తోంది? బాగా చూసి చెప్పండి. చెప్పలేరా! అర్రే పిడుగులూ... మనిషి జీవితంలోని మూడు దశలు అగుపడ్డంలేదూ...

బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. చిన్నపిల్లవాడు, యువతి, వృద్ధుడు...కనిపించారా! మరదే ఆర్టిస్టు గొప్పతనం. అందుకేనర్రా! గట్టిగా చప్పట్లు చరిచి ఆర్టిస్టు అంకుల్‌ని అభినందిద్దామే.

నిను వీడని నీడను నేనే



ఈపాట పాడుతోంది ఎవరనుకున్నారు! ఇక్కడ ఒక గాలిపటం వుందికదా. దాని నీడ అన్నమాట. అదేంటనేది మీరే కనిపెట్టాలి.

...సమస్ ట్రీ

...కారం (1వ బొమ్మలో
...ష్టమొచ్చిన ఆకారంలో
...వ అట్టముక్క మీద (3వ
...పున ఓ అట్టముక్కను

... చిన్న చిన్న నక్షత్రాలను
...ల్లు



వాహనాలను కనిపెట్టగలరా!

M	J	E	E	P	A	M	S	G
W	C	A	R	Y	L	O	C	S
C	E	W	Q	S	U	P	O	D
R	O	K	M	H	F	E	O	B
A	B	Z	P	I	U	D	T	U
N	L	H	V	P	C	O	E	S
E	R	F	M	S	I	P	R	T
B	I	C	Y	C	L	E	V	X
A	E	R	O	P	L	A	N	E

CRANE BUS
CAR JEEP SHIP
BICYCLE SCOOTER AEROPLANE

ఫ్రెండ్స్! మీకు రకరకాల వాహనాలను గురించి తెలునుకోవడమన్నా. వాటి బొమ్మలను సేకరించడమన్నా చాలా ఇష్టమా. మరైతే ఇక్కడ 8 వాహనాలున్నాయి. వాటి స్పెల్లింగులు కారు బొమ్మలో కనిపిస్తున్నాయి కదా. మరి పైనున్న అక్షరాల్లో వాటిని గుర్తించి నున్నా చుట్టండే.



బి.వి.పి.పి.కుమార్

మాటే మంత్రమో...అన్న పాట నేడు సెల్‌ఫోన్‌కు అక్షరాలా సరిపోతుంది. ఎందుకంటే ఈమధ్య ఎవరి చేతుల్లో చూసినా మొబైల్ ఫోన్లు దర్శనమిస్తున్నాయి. రకరకాల ఆకర్షణీయమైన మోడళ్లు, వివిధ రకాలైన ఆప్షన్లతో లభిస్తున్నాయి. కెమెరా, మల్టీమీడియా, ఎంపీ3, వీడియోప్లేయర్ ఇలా చెబుతూపోతే...

సెల్లులో ఏముంది?!!

ఒక మినీ ల్యాప్‌టాప్ సెల్‌ఫోన్‌లా రూపు సంతరించుకుంది కాబోలు అనుకోక తప్పదు. వాకీటాకీ సైజు నుంచి చేతిలో ఇమిడిపోయే సైజుకు మొబైల్ ఫోన్లు వచ్చాయి. చేతిలో సెల్‌ఫోన్ లేకుండా ఆధునిక యువత బయటకు రాలేకపోతున్నారంటే నమ్మలేని నిజం! అవును! దేశీయంగా సెల్‌ఫోన్ అమ్మకాలు విపరీతంగా పెరిగాయి. విభిన్న రకాల మోడళ్లలో తయారైన సెల్‌ఫోన్లు నేటి యువత మనస్సును దోచుకుంటున్నాయి. అవును మరి! మీరు ఎవరి అభిమానులు? అని నేటి యువతరాన్ని ప్రశ్నిస్తే... వారి ఓటు సెల్‌ఫోనుకే. గతంలో ఫోన్ ఉందంటేనే గొప్పగా చూసేవారు. అప్పట్లో ఫోన్ చేయాలంటే మొదట టెలిఫోన్ ఆపరేటర్‌కు ఫోన్‌చేసి, ట్రంకాల్ బుక్ చేయాలి. 1995-98 కాలంలో సెల్‌ఫోన్ తమ హోదాను తెలిపే సాధనంగా వాడారు. 1999 తర్వాత భారత సెల్‌ఫోన్‌రంగంలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీంతో సెల్‌ఫోన్ సామాన్యుడి చేతికి చేరువైంది. మొదట్లో దీని ధర ఎక్కువగానే ఉండేది. తర్వాత రకరకాల ఆఫర్లతో వినియోగ దారులను ఆకర్షించాయి సెల్‌ఫోన్ తయారీ కంపెనీలు. దీంతో ప్రజలు సెల్‌ఫోన్లు కొనడం ప్రారంభించారు.

ఎన్నెన్నో ఫీచర్లు...

సెల్‌ఫోన్‌లో వివిధ రకాలైన మోడళ్లు లభిస్తున్నాయి. వీటిల్లో రకరకాల ఫీచర్లున్నాయి. కెమెరా, మల్టీమీడియా, ఎంపీ3, వీడియోప్లేయర్స్ ఇలా చెప్పుకుంటూ పోతే మినీల్యాప్‌టాప్‌ను తలపిస్తోంది నేటి సెల్‌ఫోన్. సెల్‌ఫోన్‌ను కంప్యూటర్‌తో అనుసంధానించి, అద్భుతమైన సౌకర్యాలను వినియోగదారులు పొందవచ్చు. కంప్యూటర్‌లో మనం డెస్క్‌టాప్ మీద స్క్రీన్‌సేవర్లను, వాల్‌పేపర్లను ఎలా పొందుపరుచుంటామో, అదేవిధంగా మనకు నచ్చిన వివిధ డిజైన్లను మొబైల్‌లోనూ పొందుపర్చుకోవచ్చు. ఇలా చేయటానికి కొన్నిసార్లు కొంత మొత్తాన్ని రుసుముగా చెల్లించాలి. లేదంటే మీ సెల్‌ఫోనుకు బ్లూటూత్, లేక ఇన్‌ఫ్రారెడ్ సౌకర్యం ఉంటే చాలు. మీ మనస్సుకు పసందైన స్క్రీన్‌సేవర్లను, వాల్‌పేపర్లను కంప్యూటర్‌నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. అంతేకాదు మనకు నచ్చిన రింగ్‌టోన్‌లను మనమే కంపోజ్ చేసుకోవచ్చు. ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేయవచ్చు. ఇంటర్నెట్‌లో సెల్‌ఫోన్‌కు రింగ్‌టోన్లను అందించే సాఫ్ట్‌వేర్స్ చాలా ఉన్నాయి. ఎస్ఎమ్ఎస్‌లను వివిధ భాషల్లో పంపించే సాఫ్ట్‌వేర్‌లు నేడు అందుబాటులోకి వచ్చాయి. ఇ-మెయిల్స్‌ను సెల్‌ఫోన్‌లోనే చూసుకోవచ్చు, మెయిల్స్‌ను చేయొచ్చు. ఎఫ్ఎమ్, కమ్యూనిటీ రేడియో ప్రసారాలను వినవచ్చు. క్రికెట్ మ్యాచ్ ప్రత్యక్షప్రసారలను సెల్‌ఫోన్ నుంచి వీక్షించవచ్చు. అంతేగాక కొన్ని సైట్‌లనుండి సెల్‌ఫోన్‌లకు ఉచితంగా ఎస్ఎమ్ఎస్‌లను పంపొచ్చు.

ఇంటర్నెట్ అందరికీ అందుబాటులోకి వచ్చాక, టెక్నాలజీ సామాన్య మానవుడి ముంగిట

నిలిచింది. ఇంటర్నెట్ చూడాలంటే కంప్యూటర్ కావాలి. ఇదొకప్పటి మాట. మరి నేడు ఇంటర్నెట్‌ను మన అరచేతిలోనే అంటే మన మొబైల్‌ఫోన్ నుంచే చూడొచ్చు. అంతేగాక ఇంటర్నెట్‌ను వేగంగా అందించే 3జి టెక్నాలజీ అభివృద్ధి చెందింది. దీంతో విశ్వసమాచారం మొబైల్‌లోనే అందుబాటులోకి వచ్చింది. దీంతో యువతకు సెల్‌ఫోన్ ఓ క్రేజీగా మారింది. ప్రేమికులు, స్నేహితులు, బంధువులు, ఆత్మీయులు... ఇలా విభిన్న తరగతులవారు తమవారు ఎలా ఉన్నారో తెల్సుకోవటానికి సెల్‌ఫోన్‌ను వాడుతున్నారు.

రింగ్‌టోన్స్, పిక్చర్‌మెసేజెస్, ఆపరేటర్ లోగోస్, వాల్‌పేపర్స్, గేమ్స్, సాంగ్స్ ఇలా పలుఫీచర్లు సెల్‌ఫోన్లలో పొందుపరుచుకోవటానికి రెడిఫ్, యాహూ మొబైల్, సిఫీవంటి ప్రముఖ పోర్టళ్లు వీటిని అందజేస్తున్నాయి. ఆయా పోర్టళ్లు ఎస్ఎమ్ఎస్‌లను ఉచితంగా పంపటానికి అనుమతిస్తున్నాయి.

ఉచితంగా ఎస్ఎమ్ఎస్‌లు?

http://mobile.yahoo.com/ అనే సైట్‌లోనికి వెళ్లి మీరు రిజిష్టర్ చేసుకోండి. ఉచితంగా ఎస్ఎమ్ఎస్‌లను పంపే సైట్స్ నుంచి మీరు మొబైల్ నెంబర్‌ను ఎంటర్ చేసి, పంపాల్సిన సమాచారాన్ని టైప్ చేసి సెండ్ అంటే చాలు.

రింగ్‌టోన్స్, స్క్రీన్‌సేవర్లను డౌన్‌లోడ్ చేయడం ఎలా?

ముందు మీ మొబైల్ యూజర్‌గైడ్‌ను చదవండి. మీ మొబైల్‌ఫోన్ డౌన్‌లోడ్ సామర్థ్యాన్ని కల్గి ఉంటే మీరు **http://mobile.yahoo.com/** సైట్‌లోకి వెళ్లండి. హోంపేజి కన్పిస్తుంది. అక్కడ రింగ్‌టోన్స్, పిక్చర్ మెసేజెస్ వంటి ఆప్షన్లు ఉంటాయి. వాటిని సెలక్ట్ చేయండి. అవి నెంబర్‌ను చూపిస్తాయి. వెంటనే ఆ నెంబర్‌ను మీ మొబైల్ హ్యాండ్‌సెట్‌లో టైప్ చేసి 8243కి ఎస్ఎమ్ఎస్ పంపాలి. తర్వాత కొద్దిసేపటికి మీ మొబైల్ స్క్రీన్‌పై రింగ్‌టోన్ రిసీవ్డ్ అనే మెసేజీ కన్పిస్తుంది. దాన్ని సేవ్ చేస్తేసరి. దీనికి శ్రమ పడే కన్నా నేడు కొన్ని సబ్‌స్క్రైబర్లు కొంత రుసుమును డీలర్లకు చెల్లిస్తే చాలు... మనస్సుకు నచ్చిన రింగ్‌టోన్లను అందజేస్తున్నాయి. **http://www.rediff.com/mobile/**

రుసుము చెల్లించాల్సిందే...

అవును! ఎయిర్‌టెల్, ఐడియా, బిఎస్ఎన్ఎల్, హచ్, రిలయన్స్, టాటా ఇండికాం మొదలగు సబ్‌స్క్రైబర్లు పిక్చర్ మెసేజెస్, ఆపరేటర్ లోగోస్, వాల్‌పేపర్స్, స్క్రీన్‌సేవర్స్ , గేమ్స్, రింగ్‌టోన్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవటానికి మూడు రూపాయల నుంచి 150 రూపాయల వరకు (ఫీచర్లును బట్టి) రుసుమును వసూలు చేస్తున్నారు. నేడు ఆపరేటర్లు అందరూ అన్ని రకాల ఫీచర్లనూ వినియోగదారులకు అందించటంలో పోటీపడటంతో ఆకాశాన ఉన్న ధరలు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయి.

గేమ్స్‌లో రకాలు..

గేమ్స్‌లో అందరూ నేడు ఎక్కువగా జావా ప్రోగ్రామ్ ఆధారిత గేమ్స్‌ను వాడుతున్నారు. వాప్/ జిపిఆర్ఎస్ సౌకర్యం మీ సెల్‌ఫోన్‌కు ఉంటే మీరు యాహూ మొబైల్‌లోకి లాగిన్ అయి మీ మనస్సుకు నచ్చే గేమ్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

పాటల మాటేంటి?

నిక్షేపంగా వినవచ్చు. దీనికి మీ సెల్‌ఫోన్‌లో ఎంపి3 పాటలు డౌన్‌లోడ్ చేసుకునే సౌకర్యం ఉండటమే. నోకియా, స్యామ్‌సంగ్, మోటరోలా, ఎల్‌జి, సోనీఎరిక్‌సన్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ సౌకర్యాన్ని అందిస్తున్నాయి.

మరి రేడియో, టీవీ?

మీ మొబైల్‌ఫోన్‌లో ఎఫ్ఎమ్ ఫీచరు ఉంటే చాలు. మీ ప్రాంతంలో వచ్చే ఎఫ్ఎమ్ కార్యక్రమాలను ఆస్వాదించవచ్చు. నోకియా ఇటీవల ప్రవేశపెట్టిన కమ్యూనల్ రేడియో సరికొత్త అధ్యాయానికి తెరతీసింది. నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన నేటి తరుణంలో మీ మొబైల్‌ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్‌ను వీక్షించవచ్చు. అయితే ఇందుకోసం మీ హేండ్‌సెట్ వాప్/ జిపిఆర్ఎస్ సౌకర్యంతో పాటు టీవీసౌకర్యాన్నీ అందించగలగాలి.

టెలిడీఎన్ఏ నుంచి మొబైల్ టీవీ సేవలు

వేగంగా విస్తరిస్తున్న మొబైల్ ఫోన్ల వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని బెంగుళూరుకు చెందిన టెలిడీఎన్ఏ సరికొత్త విలువ ఆధారిత సేవలను ప్రవేశపెట్టింది. "ఇండియా మొబైల్ టీవీ" ఈ సేవలను ప్రారంభించింది. సెల్‌ఫోన్లో టీవీ ప్రత్యక్ష ప్రసారాలను అందించే లక్ష్యంతో ఈ సేవలను రూపొందించింది. ఈ తరహా సేవలకు అవసరమైన వైమ్యాక్స్(4జీ) టెలికాం సేవలు ప్రస్తుతం అందుబాటులో లేకపోవడంతో ప్రస్తుతానికి టీవీ క్లిప్స్, మొబైల్ గేమ్స్, ఇతర విలువ ఆధారిత సేవలను మాత్రమే అందించనున్నట్లు కంపెనీ వెల్లడించింది. వచ్చే ఏడాది చివరికల్లా భారత్‌లో 4జీ ఆధారిత టెలికాం టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన వెంటనే తాము పూర్తిస్థాయి సేవలను అందిస్తామన్నారు.

మొబైల్ ఫోన్ వాడేవారికి త్వరలో టెక్స్ట్ మెసేజెస్(ఎస్ఎమ్ఎస్)లకు కాలం చెల్లనుంది. వాటికి బదులుగా వాయిస్ మెసేజెస్ (విఎంఎస్)లను పంపవచ్చును. ఈ విఎస్ఎం సర్వీసులను భారతీయ మొబైల్ వినియోగ దారుల కోసం అందించేందుకు అమెరికాకు చెందిన వాయిస్‌బేస్డ్ అప్లికేషన్లను అందించే బబుల్ మోషన్ సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే వివిధ మొబైల్ ఆపరేటర్లతో చర్చలు జరుపుతున్నట్లు బబుల్ పేర్కొన్నది. ప్రస్తుతం ఈ సర్వీసులను జిఎస్ఎమ్ ప్రొవైడర్ ఎయిర్‌టెల్, సిడిఎంఏ ప్రొవైడర్ రిల



యన్స్ ప్రారంభించాయి. ఈ సర్వీసులు డిసెంబరు చివరికి అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశాలు న్నాయి. కొత్త సర్వీసు కావున కస్టమర్ల నుండి ప్రొవైడర్లు ఎక్కువ మొత్తాన్ని వసూలు చేయటం సహజమే. ప్రస్తుతం నిమిషానికి రెండు రూపాయలు వసూలు చేస్తున్నా, భవిష్యత్తులో వీటి టారిఫ్‌లు మార్చవచ్చు.

ఏమిటీ ఎస్ఎమ్ఎస్, ఎమ్ఎమ్ఎస్, వివిఎమ్ఎస్‌లు?

ఎస్ఎమ్ఎస్ అంటే షార్ట్‌మెసేజింగ్ సర్వీసు అని అర్థం. దీని ద్వారా టెక్స్ట్ మెసేజ్‌లను పంపుకోవచ్చును. ఇది అందరికీ తెల్సిందే. ఎమ్ఎమ్ఎస్ అంటే మల్టీ మెసేజింగ్ సర్వీసు అని అర్థం. దీని ద్వారా వాయిస్, టెక్ట్స్, పిక్చర్‌లను ఏకకాలంలో పంపుకోవచ్చు. అనగా మల్టీమీడియాతో కూడిన వివిధ ఆబ్జెక్టులను ఒకేసారి కలిపి మన సన్నిహితులమొబైల్‌ఫోన్లకు ఇ-మెయిల్స్ పంపవచ్చు.



మొబైల్ నుంచి మొబైల్‌కి మనం ఎమ్ఎమ్ఎస్ పంపాలంటే ముందు ఆ మొబైల్ ఎమ్ఎమ్ఎస్ సపోర్టు కలిగి ఉండాలి. హ్యాండ్‌సెట్ సపోర్టు చేయకపోతే ఎమ్ఎమ్ఎస్ రాదు. ఇప్పుడు ప్రొవైడర్లు దీనిని వాల్యూయాడెడ్ సర్వీసుగా గుర్తించారు. దీంతో ఈ ఎమ్ఎమ్ఎస్ పనిచేయాలంటే సర్వీసు ప్రొవైడర్ యాక్టివ్ చేయా ల్సిందే.

వివిఎమ్ఎస్ అంటే వాయిస్ వెయిల్ సర్వీస్ (వాయిస్ మెయిల్ బాక్స్ కాదు). దీనికి హ్యాండ్‌సెట్ ఎలా ఉన్నా పర్వాలేదు. సర్వీస్ ప్రొవైడర్ (ఉదా: రిలయన్స్ మొబైల్‌లో నుంచి 1234111కి డయల్ చేసి ఆప్షన్‌ను ఎంచుకొని మీరు మీ సన్నిహితులతో చెప్పదల చుకున్న విషయాన్ని మాట్లాడి, ఐవిఆర్ చెప్పిన విధంగా ఫాలో అయితే) దేశంలో ఏ ఫోన్‌కయినా వివిఎమ్ఎస్‌ని పంపవచ్చును. ఎయిర్‌టెల్ దీన్ని మహారాష్ట్రలో ప్రారంభించింది. నిమిషానికి 75పైసలు వసూలు చేస్తోంది. ఈ మెసేజ్‌ను వచ్చినప్పుడు వినటం ఉచితం. మరలా వినాలనుకుంటే 75పైసలు చెల్లించాలి. ఇక మెసేజ్‌లుండవ్... మన మాటల్నే రికార్డు చేసి పంపినట్లవుతుంది. జనవరి నాటికి అందరికీ అందుబాటులో వచ్చే అవకాశాలున్నాయి.



సెల్‌ఫోన్ పోతే...

మీరు వెంటనే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ చేయాలి. ఎఫ్ఐఆర్ జిరాక్స్ కాపీని మీ ప్రొవైడర్లకు అందజేసి వెంటనే మీ కనెక్షన్‌ను డిస్‌కనెక్ట్ చేయిం చండి. అలస్యమైతే మీ సెల్‌ఫోన్ దుర్వినియోగ మయ్యే అవకాశా లున్నాయి. ముందుగా కొద్ది పాటి జాగ్రత్తలు తీసుకుంటే మీ సెల్‌ఫోన్ పోయినా దుర్వినియోగం కాకుండా చూడవచ్చు. దానికి మీరు చేయ వల్సిందల్లా మీ సెల్‌ఫోన్ సెక్యూరిటీ లాక్‌ను ఆన్ చేసి, మీకు మాత్రమే తెల్సిన పిన్ నెంబర్‌ని ఇవ్వటం. ఇంకోసారి మీ సిమ్‌కార్డు పిన్ నెంబర్‌ను ఆన్ చేయటం. సెల్‌ఫోన్ స్విచాన్ చేసిన వెంటనే దీన్ని ఎంటర్‌చేయాలి. 10సార్లు తప్పు నెంబర్ ఎంటర్‌చేస్తే సిమ్‌కార్డ్ లాక్ అయిపోతుంది. సెల్‌ఫోన్ ఆ సిమ్‌కార్డు కాకుండా వేరే సిమ్‌కార్డు వేసినా అనుమతించదు. అంతేగాక మీ సెల్‌ఫోన్‌లో ***#06# (imei number)**ను ఎంటర్ చేస్తే పదహారు అంకెల నెంబర్ కన్పిస్తుంది. ఈ నెంబర్‌ను జాగ్రత్తగా రాసి భద్రపరుచుకోండి. ఒకవేళ మీ సెల్‌ఫోన్ పోతే మీ సర్వీస్ ప్రొవైడర్‌కు ఈ నెంబర్‌ను తెలియజేసి హ్యాండ్‌సెట్‌ను బ్లాక్ చేయించవచ్చు.

వేలకు వేలు పోసి కొంటున్న నేటితరం సెల్‌ఫోన్ చోరీ అయితే ఎలా? అందుకే కొద్ది మొత్తాన్ని వెచ్చించి యాంటీ తెఫ్ట్‌సాఫ్ట్‌వేర్‌ని డౌన్‌లోడ్ చేసుకుంటే సరి. మీ హ్యాండ్‌సెట్‌లో సిమ్ కార్డు మారిస్తే తెలిసే విధంగా మీరు మరో రెండు సెల్‌ఫోన్ నెంబర్‌లను అందులో ఎంటర్ చేయాలి. అలా చేయటం వల్ల హ్యాండ్‌సెట్ పోయినా, అది దొంగిలించిన వ్యక్తి సిమ్‌కార్డును మార్చినా, వెంటనే మీరు మీ సెల్‌ఫోన్‌ను ఏ నెంబర్ వ్యక్తి ఉపయోగిస్తున్నాడో తెల్సుకోవచ్చు. దీనికి కూడా మీ సెల్‌ఫోన్‌లో జిపిఆర్ఎస్(జనరల్ పాకెట్ రేడియో సర్వీస్) కలిగి ఉండాలి. అంతేగాక మీ ఇ-మెయిల్ ఎకౌంట్‌కి అతను కాల్‌చేస్తున్న ఫోన్‌నెంబర్లు ఎంటర్ అయ్యే విధంగా ఫీడ్ చేయవచ్చు.

సెల్‌ఫోన్ క్లోనింగ్?

జాగ్రత్త! అపరిచితులకు మీ సెల్‌ఫోన్‌ను ఇవ్వకండి! ఇచ్చారో మీకు తెలియకుండానే మీ సెల్‌బిల్లు అమాంతంగా పెరగవచ్చు. మీరు చేయని కాల్స్‌కి కూడా మీ జేబుకి చిల్లు పడే అవకాశం ఉంది. మీ సెల్‌ఫోన్‌లోని ఇమీ నెంబర్‌ను నోట్‌చేసుకొని వేరే సెల్‌లోని ఇమీ నెంబర్‌ను డిలీట్‌చేసి, మీ ఇమీ నెంబర్‌ను ఎంటర్ చేస్తారు. ఇక ఇక్కడ నుంచి సెల్‌ఫోన్‌లో మీరు కాల్ చేయకపోయినా కాల్స్ వెళతాయి. సర్వీస్ ప్రొవైడర్‌లు మీ సిమ్‌కార్డుకన్నా, మీ హ్యాండ్‌సెట్ ఆధారంగా సర్వీసును అందిస్తారు. సిమ్‌బ్లాక్‌చేస్తే సర్వీస్‌నుండి తొలిగినట్లే. కలర్ సెల్‌ఫోన్‌ల కేవలం 1999/-రూ.లకే అంటూ ఒక సంవత్సరం ఉచిత ఇన్‌కమింగ్, సౌకర్యం, ప్రీపెయిడ్ ఓచర్లు పొందండి. అంటూ వివిధ సెల్‌ఫోన్ ఆపరేటర్‌లు ఇచ్చే ఆఫర్‌లకి ఫ్లాట్ అయిపోయి, సెల్ కొన్నాక, ప్రొవైడర్ నచ్చక, సిమ్‌ని మార్చుకోలేక ఇబ్బంది పడటం చాలా మందికి అనుభవమే. ముందుగా హ్యాండ్‌సెట్స్‌ని అందించే ఆపరేటర్లు ముందుగా తమ కంపెనీల సిమ్‌కార్డులని మాత్రమే అందులో పనిచేసే విధంగా లాక్ చేస్తారు. అలాంటి ఫోన్‌లలో మరే సిమ్‌కార్డు ఇన్‌సర్ట్ చేసినా అవి పనిచెయ్యవు. అయితే ఫోన్ అన్‌లాక్ కోడ్‌లను తెలుసుకొని వాటిని సెల్‌ఫోన్‌లో ఎంటర్ చేయటం ద్వారా అన్‌లాక్ చెయ్యవచ్చు. అన్‌లాక్ చేసిన తర్వాత ఏ నెట్‌వర్క్ సిమ్‌కార్డుని అయినా సెల్‌ఫోన్‌లో వాడవచ్చును.

http://www.thetravelinsider.info/roadwarriorcontent/ అనే వెబ్‌సైట్‌లో కొంత మొత్తాన్ని చెల్లించి నోకియా, మోటరోలా, సామ్‌సంగ్, సోనీఎరిక్‌సన్ వంటి వివిధ కంపెనీల అన్‌లాక్ కోడ్‌లు పొందవచ్చు.



డా॥ఎన్ ఉపేంద్ర కుమార్,
కన్సల్టెంట్ యూరాలజిస్ట్ అండ్ ఆంద్రాలజిస్ట్,
డాక్టర్ రామయ్యాస్ ప్రమీల హాస్పిటల్స్,
యూరాలజీ, నెఫ్రాలజీ సెంటర్,
బషీర్‌బాగ్, హైదరాబాద్.
9848707015.

అదుపులేని మూత్రవిసర్జనా?

మూత్రవిసర్జనకు సంబంధించి అనేక రకాల బాధలు ఎదురవుతుంటాయి. ఇందులో ముఖ్యమైంది మూత్రవిసర్జన నియంత్రణ కోల్పోవడం, అనియంత్రితంగా మూత్రం విడుదలవడం, మూత్రాన్ని ఆపుకోలేని పరిస్థితి ఎదురుకావడం. దీనికి రెండు రకాలు.

1. ఒత్తిడిని తట్టుకోలేకపోవడం
2. తరచూ మూత్రానికెళ్లాల్సి రావడం

ఒత్తిడిని తట్టుకోలేక పోవడం

దగ్గడం, తుమ్మడం, నవ్వడం లేదా వ్యాయామాలు చేయడం వంటి సందర్భాల్లో తలెత్తే పరిస్థితి. మూత్రాశయం వెంటవెంటనే సంకోచించడం, వ్యక్తి ప్రమేయం లేకుండానే మూత్రం బొట్టుబొట్టుగా కారడం, ఫలితంగా అత్యవసరంగా మూత్రవిసర్జకు వెళ్లాల్సి రావడం.

పిల్లల్లోనూ...

వయస్సు పెరిగిన వారిలో ఇది సాధారణం. పురుషుల్లో కన్నా మహిళల్లోనే ఈ సమస్య అధికం. చిన్నపిల్లల్లోనూ ఈ తరహా లక్షణాలు కన్పించినప్పటికీ, వారిని ఈ వ్యాధికి గురైనవారిగా గుర్తించం. వారు టాయ్‌లెట్ వెళ్లే విధంగా శిక్షణ పొందేవరకూ, అలా శిక్షణ పొందని కారణంగానే ఇలా జరుగుతోందని భావిస్తుంటాం. ఆరేళ్లు నిండే దాకా పిల్లల్లో ఇలాంటి లక్షణాలు కన్పించడం సహజమే. యుక్తవయస్సులోని పిల్లలు నవ్వినపుడూ ఇలాంటి పరిస్థితి తలెత్తవచ్చు. ఐదారేళ్లు వచ్చేదాకా రాత్రిపూట పక్కతడపడం పిల్లల్లో సహజమే.

సాధారణ మూత్రవిసర్జన

మూత్రాన్ని నిలిపి ఉంచుకోవడమనేది సాధారణంగా శరీరతత్వంపై, మూత్రమార్గం, నాడీమండలం పనితీరులపై ఆధారపడి ఉంటుంది. ఇది సాధారణంగా ఉండాలంటే, మూత్రానికి వెళ్లాల్సిన అవసరాన్ని, ఆ అవసరానికి తగినవిధంగా స్పందించడంలో తగిన శారీరక, మానసిక శక్తిసామర్థ్యాలను పొందాల్సి ఉంటుంది.

మూత్ర విసర్జన ప్రక్రియ రెండు దశల్లో...

1. నిండడం, నిల్వ ఉండే దశ
2. ఖాళీ చేసే దశ

మొదటిదశలో కిడ్నీలనుంచి వచ్చే మూత్రంతో మూత్రాశయం నిండడం ప్రారంభమవుతుంది. మూత్రపరిమాణానికి అనుగుణంగా మూత్రాశయం విస్తరిస్తుంటుంది. దాదాపు 200 మిల్లీలీటర్ల మూత్రం మూత్రాశయంలో నిల్వ అయ్యాక, మూత్రం వస్తుందన్న భావన కలుగుతుంది. ఇందుకు నాడీమండలం ప్రతిస్పందిస్తుంది. మూత్రానికి వెళ్లాలన్న హెచ్చరికను అందిస్తుంది. ఆ సమయంలోనూ మూత్రాశయం నిండుతూనే ఉంటుంది. సాధారణంగా ఒక వ్యక్తి దాదాపు 350 మిల్లీలీటర్ల నుంచి 550 మిల్లీలీటర్ల వరకు మూత్రాన్ని నిల్వ ఉంచుకోగలుగుతాడు. ఇందుకు మూత్రాశయం చుట్టూరా ఉండే కండరాలు దోహదపడతాయి. దాంతోపాటే మూత్రాశయ గోడకండరం సరిగా పనిచేయడం అవసరం. మూత్రాశయం నుంచి మూత్రాన్ని బయటికి పంపించేందుకు మూత్రాశయ గోడకండరం సరిగా సంకోచించే శక్తి కలిగి ఉండాలి. అదే సమయంలో, శరీరం నుంచి మూత్రాన్ని బయటికి పంపించేందుకు అంతర్భాగాలు రిలాక్స్ కావడమూ అవసరమే.

మూత్రాన్ని ఆపుకోలేని పరిస్థితి అనేది ఆకస్మికమూ, తాత్కాలికమూ కావచ్చు. లేదా కొనసాగుతున్న దీర్ఘకాలిక సమస్య కూడా కావచ్చు.

ఆకస్మిక, తాత్కాలిక సమస్యకు కారణాలు

- మూత్రమార్గం ఇన్‌ఫెక్షన్ లేదా మంట



- ప్రొస్టేట్ ఇన్‌ఫెక్షన్ లేదా మంట
- మలబద్ధకం వల్ల మంట, మూత్రాశయంపై ఒత్తిడి
- ఇతరత్రా వ్యాధులకు మందుల వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలు
- మధుమేహాన్ని సరిగా నియంత్రించుకోలేక పోవడంవంటి కారణాలతో యూరిన్ మొత్తాలు అధికం కావడం
- గర్భధారణ
- బరువు పెరగడం
- స్వల్పకాలిక బెడ్‌రెస్ట్ (ఉదాహరణకు సర్జరీ అనంతరం)
- మానసిక ఆందోళన

దీర్ఘకాలిక కారణాలు

- వెన్నెముక గాయాలు
- మూత్రమార్గానికి సంబంధించిన అసాధారణ అంశాలు
- నాడీ వ్యవస్థ లేదా రక్తనాళాలు గట్టిపడడం లేదా పక్షవాతం
- మూత్రాశయం తెరుచుకోడానికి, మూసుకోడానికి సంబంధించిన వృత్తాకార కండరాలు బలహీనపడడం. పురుషుల్లో ప్రొస్టేట్, మహిళల్లో జననేంద్రియ సంబంధిత సర్జరీల వల్ల ఇలా అయ్యే అవకాశముంది.
- ఎక్కువ సార్లు గర్భందాల్చడం వల్ల మహిళల్లో మూత్రాశయం, మూత్రమార్గం, మలాశయంలాంటివి జననేంద్రియ సమీపప్రాంతంలోకి జారడం.
- పురుషుల్లో ప్రొస్టేట్ పరిమాణం అధికంగా ఉండడం
- మానసిక ఆందోళన, నిరుత్సాహం లేదా అల్జీమర్స్ (వృద్ధాప్యంలో కలిగే మతిమరుపు సంబంధిత) వ్యాధి
- పొత్తికడుపు ప్రాంతంలో రేడియేషన్ చికిత్స వల్ల నరాలు లేదా కండరాలు దెబ్బతినడం
- మూత్రాశయ క్యాన్సర్
- మూత్రాశయ అనియంత్రిక సంకోచ వ్యాకోచాలు

(మిగతాది వచ్చేవారం)

కథ

ఆడపిల్ల - అలక్ష్యం

పారుపల్లి వెంకటేశ్వరరావు

లత నాకు ప్రాణస్నేహితురాలు. చదువు, చక్కదనం, చమత్కార సంభాషణ, పట్టుదల, పంతం అన్నిట్లో దానికదే సాటి. వాళ్ళది పేదకుంటుంబం. మా చుట్టరికం దూరపుదే అయినా స్నేహం మాత్రం అతి దగ్గర! ఇద్దరం ఒకే వయసువాళ్లం. మా ఇంట్లో నేను పెద్దకూతురిని. వాళ్ళింట్లో లత చిన్న కూతురు.

లత, నేను పదోతరగతి వరకు ఒకేక్లాసు. మా ఇద్దరిదీ ఒకే మాట. ఒకే బాట! ఇద్దరం పదవ తరగతి ఫస్టుక్లాసులో పాసయ్యాం. స్కూల్లో ఫస్టుర్యాంకు మాత్రం లతదే!

"సునీతా, నీలాగా నాకు కాలేజీలో చేరే అవకాశంలేదు. ఇంట్లో మిషనుంది గనుక టైలరింగు నేర్చుకుంటూ మా అన్నయ్యకు సాయం చేస్తూ, ప్రైవేటుగా ఇంటర్‌మీడియట్ చదివి పరీక్ష రాస్తాను. అంది లత.

లతను వదిలి కాలేజీలో చేరటం నాకు బాధగానే ఉంది. నాతోపాటు తనను కాలేజీలో చేర్పించి చదివించగల శక్తి మాకుంది. కానీ నాన్న అందుకు అంగీకరించే మనిషి కాదు. నేను లతకు చేయగలిగిందేమీ లేదు. అది ఇంటర్‌మీడియట్ ప్రైవేటుగా రాయటానికి సహకారం అందిస్తానన్నాను.

నన్ను హైదరాబాదులో ఇంటర్మీడియట్ ఎంపిసిలో చేర్పించి, పెద్దమ్మగారింట్లో ఉంచారు. వాళ్లకు ఒక్కడే కొడుకు. అన్నయ్య శశికాంత్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు.

నా సహకారంతో లత పోస్టల్ కోచింగు తీసుకుంటూ ఇంటర్‌మీడియట్ చదువుతోంది. నేను సెలవుల్లో ఊరు వెళ్లినప్పుడు ఎక్కువగా లత దగ్గరే గడిపేదాన్ని. నాకు 60వ ర్యాంకు రాగా ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగులో చేర్పించాలని నాన్న నిర్ణయించాడు. వేసవి సెలవుల్లో ఊరెళ్ళినపుడు లతను ప్రైవేటుగా బిఏ చదవమన్నాను కానీ వాళ్ళ నాన్నగారికి తనింకా చదవటం ఇష్టంలేదు.

"అదింకా చదివితే దానికి తగ్గ సంబంధం మేం తీసుకురాగలమా? మాకూ కోరికలుంటాయి. కానీ అవి తీరేదారి లేనప్పుడు సర్దుకుపోవాలి. పేదవాళ్లం గదా! మా బంధువో సంబంధం చూశారమ్మా! మంచి రైతు కుటుంబంలో పుట్టిన అబ్బాయి, పదవతరగతి చదివాడట. వ్యవసాయ పనులన్నీ తెలుసట. ఇరవైయకరాల పొలముంది. మంచి కటుంబం. లతను కట్నం లేకుండా చేసుకుంటామన్నారు. ఈ అవకాశం చేయిజారిపోతే మళ్లీ దొరకదు. నువ్వు కూడా లతకు చెప్పమ్మా!" అన్నారాయన.

లతకు నేనేం చెప్పాలో అర్థంకాలేదు. లత ఇష్టమేమిటో కూడా తెలీదు. "మావయ్యా, అబ్బాయి బాగుంటాడా? లతకు తగిన జోడీయేనా? అతనిగురించి తెలుసా? అతను లతను చూశాడా?" అన్నాను.

అప్పుడు లత కల్పించుకుని "సునీతా! నాన్న చెప్పింది బాగానే ఉంది, సర్దుకుపోదామనే అనుకున్నాను. అందుకే అతన్ని చూసి నచ్చితే చేసుకుంటానన్నాను. అది తప్పా? అమ్మానాన్నలేమో అబ్బాయిని చూసేదేముంది, బాగానే ఉంటాడు అంటున్నారు. మావయ్య చూశాడట. 'అతనికేం కన్నొంక, కాలొంకలేదు. అనాకారి కాదు' అంటున్నాడు. మావయ్య వట్టి బోళా మనిషి. మర్యాద చేస్తేచాలు పొంగిపోయి వాళ్లకు అనుకూలంగా మాట్లాడతాడు. ఆయన మాటలు నమ్మలేను. నేను చూడక్కరలేదనటం బాగుందా? చెప్పవే!" అంది.

"మావయ్యా, లత చూడాలంటోందిగా, చూసే ఏర్పాటు చేయండి! అబ్బాయి కూడా లతను చూడాలనుకుంటాడు గదా!" అన్నాను.

"అమ్మాయ్ సునీతా, అతడేమీ అనాకారో, అవిటివాడో కాదు. కాకపోతే లతంత అందగాడు కాకపోవచ్చు! చూడాలని నిర్మొహమాటంగా షరతుపెట్టే స్తోమతు మనకు లేదమ్మా! మా పరిస్థితి కూడా చూడాలిగా" అని దీనంగా అన్నాడు దశరథరామయ్య.

"నవమన్మథాకారుడు కావాలన్న కోరికలు నాకేం లేవు. కాని నాకు నచ్చితేనే ఒప్పుకుంటాను. అనాకారి అనుకుంటున్నావా అని నాకు అడ్డుచెప్పటమేంటి? నాకు వ్యక్తిత్వం లేదా? నాన్నా! మొదటే చెబుతున్నా. అబ్బాయి నాకు నచ్చకపోతే ఆఖరి క్షణంలోనైనా ఒప్పుకోను. నేనేం ఆటబొమ్మను కాను. నా సంగతి మీకు తెలుసు! మాటంటే మాటే" అని లత కుండబద్దలుకొట్టినట్లు చెప్పింది.

"సరే! నచ్చితే ఒప్పుకుంటానన్నావుగా! అది చాలు! అంత పనికిరానివాడైతే ఆ డాక్టరుగారు మనకు చెప్పరు. ఆయన పొరపాటు మనిషి కాదు" అన్నాడు మావయ్య.

కొన్ని సందర్భాలల్లో వ్యక్తుల మంచితనాన్ని, వారి స్థాయినిబట్టి నమ్మకం తప్పదని నాకూ అనిపించింది. లత షరతుతోనే ఒప్పుకుంది. ఇరవైరోజుల వ్యవధిలో లగ్నాలు కుదిరాయి.

★ ★ ★

లత నా ప్రాణ స్నేహితురాలని శశికాంత్ అన్నయ్యకు తెలుసు కానీ ఆమెనెప్పుడూ చూడలేదు. లత నాకు రాసిన ఉత్తరాలు రెండు చూశాడు. ముత్యాలసరాల్లా ఉన్న అక్షరాలు, చక్కటి భావాలు చూసి మెచ్చుకున్నాడు. అన్నయ్యకు కట్నకానుకలు నచ్చవు. అన్నయ్య, నేను లత పెళ్లికి హైదరాబాదు నుండి కారులో వచ్చాం.

మగపెళ్లివారు బ్యాండుమేళాలతో తరలివచ్చి లత మేనమామ గారింట్లో దిగారు. అదే విడిదిల్లు.

లత అన్న సుధాకర్ ఎదురెళ్లి ఆచారం

ప్రకారం పెళ్లికొడుకు కాళ్లు కడిగాడు. చిరునవ్వుతో నిలిచిఉన్న పెళ్లికొడుకును పరిశీలనగా చూసి లత అన్న వెనుదిరగడం నేను గమనించాను. ఆ చూపులో ఏదో అనుమానపు ఛాయుందని నాకు అనిపించింది.

పెళ్లికొడుకు వేదికకు ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు. పక్కన మిత్రులున్నారు. మా అన్నయ్య కూడా పెళ్లికొడుక్కు దగ్గర్లో కూర్చున్నాడు. లత కొబ్బరికాయ చేతపట్టుకుని వేదికపైకొచ్చింది. పెళ్లికొడుకును పరిశీలనగా చూసింది. అది గమనించిన పెళ్లికొడుకు గోపాలకృష్ణకు నవ్వొచ్చింది. తన మిత్రులవైపు చూసి చిరునవ్వులు చిందించాడు. ఇదంతా నేను గమనిస్తున్నాను. అతను కారునలుపేం కాదు కానీ శరీరం మృదువుగా లేదు. కళావిహీనంగా ఉంది. నవ్వినప్పుడు పలువరుస తెలుపుగా లేదు. గారపట్టి కనిపించాయి.

లత అతన్ని చూడగానే ముఖంలో అయిష్టతను ప్రదర్శించింది. చేతులో వున్న కొబ్బరికాయ అక్కడ పెట్టి "నేను ఈ పెళ్లి చేసుకోను" అని పెళ్లి వేదిక దిగింది. ఆ మాట విని అందరూ తెల్లబోయారు. పెళ్లికొడుకు మొహం వివర్ణమైంది. ఒక్కక్షణం అంతా నిశ్శబ్దం. అంతలోనే జనంలో కలకలం.

డాక్టరు బలరామయ్యగారు కల్పించుకుని "అందేంటమ్మాయ్ పెళ్లిపీటలదాకా వచ్చి ఈ పెళ్లి చేసుకోను అంటావేంటి? ఇంతమంది పెద్దల ముందు మమ్మల్ని అవమానిస్తావా? ఇలా అనటానికి కారణమేంటి?"

"పెళ్లి పీటలదాకా వచ్చిన ఒక ఆడపిల్ల ఈ పెళ్లి చేసుకోను అని ఎందుకు అంటుందో మీకు తెలియదా? పెళ్లికొడుకు నచ్చకపోతేనే గదా!" అన్నది లత.

"పెళ్లికొడుకులో నీకు నచ్చనిదేంటి? పందిరిదాకా రప్పించి పీటలదాకా వచ్చి, నచ్చలేదనటం అహంకారం కాదా?" అన్నాడు డాక్టరు.

"పెళ్లికొడుకు ఇలా ఉన్నాడు, అలా ఉన్నాడు, అని ఈ పెళ్లిపందిరిలో వంకలు పెట్టటం, వర్ణించడం, నాపనికాదు! నచ్చలేదన్నది ఒక్కటే నామాట. కారణాలు అనవసరం. అహంకారం నాది కాదు. పేదింటి పిల్లగదా! కట్నంలేని పెళ్లికదా! దానికి నచ్చినా, నచ్చకపోయినా తలొంచుకుని తాళికట్టించుకుంటుందిలే అన్న అహంకారం మీవైపు, మావైపు ఉన్న పెద్దలకూ ఉంది. ఆడపిల్లకు ఇష్టాయిష్టాలు, వ్యక్తిత్వం ఉండవని ఉభయుల పెద్దలు అనుకున్నారు" అన్నది లత ధైర్యంగా.

"అలాంటి అహంకారాలు ఆడపిల్లలపట్ల అలక్ష్యభావాలు మావైపు వారికెవరికీ ఉండవు! ముందుగా చూసి నచ్చితేనే చేసుకుంటానని నువ్వే చెప్పాల్సింది. ఎందుకు చెప్పలేదు? అలా చెప్పకుండా తీరా పీటలదాకా వచ్చి చేసుకోననటం తప్పుకాదా? మమ్మల్ని తప్పుపట్టడం నీ తప్పు కాదా?" అన్నాడు డాక్టరు బలరామయ్య.

"ముందుగా చూస్తానని, నచ్చితేనే అంగీకరిస్తానని, మా పెద్దలకు స్పష్టంగా చెప్పాను. మీవైపునుండి ఎవరైనా వచ్చి అడిగినా అదేమాట చెప్పేదాన్ని! అలా అడిగారా? తప్పు నాదికాదు. ఆడపిల్లపట్ల చులకనభావం ఉన్న పెద్దలదే తప్పు! నేను పెళ్లి చేసుకోకుండానైనా ఉంటాను గానీ ఇష్టంలేని పెళ్లి చేసుకోను. ఇంకా మాట్లాడేదేంలేదు" అని లత విసురుగా లోనికెళ్లిపోయింది.

"దశరథరామయ్యగారూ! ఎందుకిలా చేశారు? మీ అమ్మాయి ముందుగా చూస్తానంటే మీరెందుక్కాదన్నారు? ఆ సంగతి మాకెందుకు చెప్పలేదు?" అన్నాడు డాక్టరు.

"డాక్టరు గారూ! ఇలా జరుగుతుందని మేం అనుకోలేదు. మా అమ్మాయి అబ్బాయిని చూడాలంటోందంటే ఏమైనా అనుకుంటారేమోనని మీకు చెప్పలేకపోయాం. మమ్మల్ని క్షమించండి! కొంచెం ఓపికపట్టండి! మా అమ్మాయిని ఎలాగైనా బతిమాలి నయానో భయానో ఒప్పించి పెళ్లి జరిపించే ప్రయత్నం చేస్తాం!" అన్నారు లత తండ్రి, మేనమామ ఇద్దరూ ప్రాధేయపడుతూ.

అప్పుడు పెళ్లికొడుకు కల్పించుకుని డాక్టరు గారితో "బాబాయ్! వాళ్ళామెని బలవంతంగా ఒప్పించినా ఈ పెళ్లికి నేనొప్పుకోను! అసలు తప్పంతా ఆమె పెద్దలదే! ఆ అమ్మాయన్నట్లు కొంత తప్పు మన వైపునా ఉంది. అమ్మాయి అందంగా ఉందని విని కట్నం ఆశించకుండా చేసుకుందామనుకున్నాం గానీ ఆమె ఇష్టాయిష్టాలు తెలుసుకోవాలనుకోకపోవడం మన తప్పే" అన్నాడు.

మనిషి రూపవమెలా ఉన్నా మనసుమంచిదేనే! పెళ్లికొడుకు సంస్కారభావం కలవాడే! అని మనసులో నేను అతన్ని అభినందించాను.

"దశరథరామయ్యగారూ! అంత స్పష్టంగా ఆ అమ్మాయి చెప్పినప్పుడు ఇంకా ఒప్పించాలనుకోవడం తప్పు. ముందుగా ఆమె మాట వినకపోవడం మీ తప్పే! అమ్మాయన్నట్లు పేదింటి పిల్లను కట్నం లేకుండా చేసుకుంటున్నాం గదాని మేం అలక్ష్యంగా ఉన్నమాట నిజమే! ఈ అనుభవం మాకు గుణపాఠమే! కాలం మారుతున్నది. సామాజిక పరిణామాన్ని మనం గమనించాలి! పెళ్లికూతురు లత అన్నట్లు ఆడపిల్లలకు ఇష్టాయిష్టాలు, వ్యక్తిత్వం ఉండవనుకోవటం, అభిప్రాయాలు తెలుసుకోకపోవటం పొరబాటే. ఇది మాకు ఊహించని వింత అనుభవం! మీ అమ్మాయి తప్పులేదు, మనకు కొత్త పాఠం నేర్పింది. వెటర్నరీ డాక్టరుగా రైతులతో నాకున్న పరిచయాలతో ఎన్నో పెళ్ళిళ్ళకు వెళ్లాను. ఒకసారి ఒక క్రైస్తవ రైతు కుటుంబంలో పెళ్లికెళ్లాను. ఆ పెళ్లిలో ఫాదర్ పెళ్లికూతురిని పిలిచి "అమ్మాయి ఈ పెళ్లికి హృదయపూర్వకంగా అంగీకరించావా? నీకు ఇష్టమైతేనే ఈ పెళ్లి జరుగుతుంది. లేకుంటే జరగదు. నీకు అంగీకారమేనా?" అనడిగాడు. ఆమె సమ్మతం తెలియజేసిన తర్వాతే ఫాదర్ పెళ్లి జరిపించాడు. వాళ్ళ సాంప్రదాయంలో ఆ నిబంధనుంది. అది నాకెంతో నచ్చింది. అటువంటి నిబంధన మన పెళ్ళిళ్ళలోనూ ఉండడం న్యాయం! మన పురాణాల్లో 'స్వయంవరాలు' అటువంటివే. సరే, ఇక మేం వెళ్తాం" అన్నాడు బలరామయ్య.

ఆయన ఆదేశంతో మగపెళ్లివారు ప్రశాంతంగా వెళ్లిపోయారు. "సునీతా! డాక్టరుగారు, పెళ్లికొడుకు, న్యాయం మాట్లాడారు. లత నిర్ణయం, ధైర్యం ప్రశంసనీయం!" అన్నాడు అన్నయ్య. హైదరాబాద్ చేరాక అన్నయ్య "సునీతా! తెలివి, ధైర్యం



ఉన్న లతను ఇక్కడ మనం ఇంజనీరింగు చదివిద్దామా?!" అన్నాడు.

"అదెలా కుదురుతుంది? లత ఎంపిసి గ్రూపుతో ఇంటరు చదవలేదుగదా" అన్నాను.

"మళ్లీ ఇంటరు ఎంపిసి గ్రూపుతో చదివించి ఎంట్రన్సు రాయిద్దాం" అన్నాడు.

"కానీ పెద్దమ్మావాళ్ళు ఒప్పుకుంటారా? లత ఇంజనీరు కావాలంటే ఆరేళ్లు చదివించాలి గదా" అన్నాను.

"సునీతా, మా అమ్మానాన్నాలు మీ నాన్నలాంటి వాళ్లుకాదు. ధర్మ గుణం వుంది. మా నాన్న సామ్యవాది. బుద్ధుడు, మార్క్సు, గాంధీ, సుందరయ్య లాంటి త్యాగమూర్తులను అభిమానిస్తాడు. మనం లతను గురించిన పరిస్థితులన్నీ చెబితే కాదనరు"

"అన్నయ్యా, ఇంతకీ నీకీ ఆలోచనెందుకొచ్చింది? లత నచ్చిందా? తనను చేసుకుంటావా?" అన్నాను.

"లతలాంటి భార్య కావాలని ఎవరైనా కోరుకుంటారు. ఆ కోరిక నాకూ ఉంది. కాని అది ఇప్పుడు కాదు. అందుకు నేను తొందరపడను. లత చదువు పూర్తికావాలి! పరిపూర్ణత సాధించిన వ్యక్తి కావాలి! తర్వాత నన్నిష్టపడాలి! అందుకు ఆరేళ్లు పట్టినా, పదహారేళ్లు పట్టినా సరే" అన్నాడు.

ఆ ఆలోచనకు ముచ్చటేసింది. అన్నయ్య, నేను ఆరోజే లతను గురించిన అన్ని విషయాలూ పెదనాన్నకు వివరంగా అరమరికలు లేకుండా చెప్పాం.

"మీరు చెప్పిన దాన్ని బట్టి అలాంటిపిల్ల ఇంటి కోడలు కావటం మాకూ ఆనందమే! అయితే కోడల్ని చేసుకోవడానికి మాత్రమే ఆ అమ్మాయిని మనం చదివిస్తే అది స్వార్థం అవుతుంది. ముందు చదివిద్దాం! మాకు మరో అమ్మాయి ఉంటే చదివించుకోమా? ప్రతిభగల పిల్లను చదివిస్తే అది పాత్రోచిత పరోపకారం! నంపాదించింది పోతూ కట్టుకుపోం! దాన్ని నద్వినియోగం చేయాలి. ఇష్టంలేని పెళ్లి చేసుకోకపోవడమే నముచితం. పెళ్ళంటే నూరేళ్లపంట!" అన్నాడు పెద్దనాన్న.

"అన్నయ్యన్నట్లు పెద్దనాన్న నిజమైన సామ్యవాది అనుకున్నాను. ఇదంతా నిజంగా లత అదృష్టమే!" అనుకున్నాను.

మర్నాడే అన్నయ్య, నేను కారులో ఊరెళ్లాం. లతను ఆమె తల్లిదండ్రుల అనుమతితో హైదరాబాదు తీసుకొచ్చాం. కాలేజీలో చేర్పించాం. ఇక తర్వాత జరిగే కథేమిటో మీ అందరికీ తెలుసు!

అవీ.. ఇవీ

అసలు పేర

టీచర్: ఒరేయ్ నీకు ఇంగ్లీష్ వచ్చా...?

విద్యార్థి: వచ్చండి...

టీచర్: ఏదీ మీ నాన్న పేరు చెప్పు.

విద్యార్థి: బ్యూటిఫుల్ రెడ్ డ్రాయర్

టీచర్: అదేంట్రా...!

విద్యార్థి: మా నాన్న అసలు పేరు సుందర్‌లాల్ చెడ్డా... మీరు ఇంగ్లీష్‌లో చెప్పమన్నారుగా... అందుకే....

- చూటీ



హయ్యర్ స్టడీ

రాము: ఒరేయ్ మురళీ, ఏంట్రా, గుట్టపై కూర్చొని చదువుతున్నావేంటి...?

మురళి: హయ్యర్ స్టడీరా బై...

- మోహన్







చల్తే... చల్తే

డా॥ జెపివైద్య

జీనాయహా... మర్నాయహా

"రాజు వెడలె రవి తేజము లలరగ..." అని సాహిత్యంలో ఉంది.

"మేము సాహితీవేత్తలమండీ బాబూ...!" అని మరీ బిగించుకొని స్వపరిచయం చేసుకునే మహనీయులు మన పవిత్రదేశంలో తక్కువా?

అలాగే - "ఆహాహా...! ఏం శృతి నాయనా! భేష్.. బావుంది... కానీ, గమకం తప్పుతున్నట్టుంది... తీవ్ర నిషాద్‌లో తార సప్తక్ ఏమిటీ నా బొంద" అని చేత్తో తొడలమీద తాళాలేస్తూ, పెదవివిరిచేవాళ్లు ఆనాడూ ఉండేవారు. ఈనాడూ ఉన్నారు.

సంగీతాన్ని ఆస్వాదించాలంటే... 'స-రి-గ-మ-'ల, రాగతాళాల పరిచయం ఉండితీరాలీ... లేకపోతే- 'ఆ... ఏమిటట? సంగీతం నేర్చుకున్నావా? ఆ... లేదా! అయితే నడూ బయటికి...'అనే మాటలు అవసరం లేదు.

"గీతం వాద్యంచ నృత్యంచ త్రయం సంగీత ముచ్యతే" - నృత్యం, గీతం, వాద్యాలు... మూడూ సంగీత రూపాలే. సంగీతం మానవుల సర్వసామాన్య భాష... పాలు తాగే బిడ్డ, ప్రపంచజ్ఞానం లేని గొడ్డు కూడా మధురసంగీతం విని మైమరిచిపోతారు.

మనం మనుష్యులం... ఖుషీతో 'పాగల్'అయిపోయినా తప్పులేదు. హిందీసినిమాలో 'ది గ్రేటెస్ట్ షోమ్యాన్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని మకుటమున్న మహారాజులా వెలిగిపోయిన అసామాన్య ప్రజ్ఞావంతుడు, నీలికళ్ల అందగాడు, భారతీయ 'చార్లీచాప్లిన్' - 'రాజ్‌కపూర్'. ఆ నీలికళ్లు 'కలలు' కనేవి... అయితే అవి 'జస్ట్ డ్రీమ్స్' కావు. అంతో ఇంతో వ్యాపార దృష్టి ఉన్న 'నీలికళ్ల రొమాంటిక్ డ్రీమ్స్' అవి. తర్వాతి రోజుల్లో కేవలం 'వ్యాపార దృష్టి లెండి' అన్న వ్యాఖ్యలు విన్పించినా 50వదశకంలో రాజ్‌కపూర్ ఉవ్వెత్తున ఎగిరిపడే కెరటాల సంగీతంతో 'సునామీ' సృష్టించాడు. దానిపేరు 'బర్సాత్...!' అలనాటి 'బొంబాయి' నగరంలో 'ఇంపీరియల్ థియేటర్'లో మరీ ఖచ్చితంగా చెప్పాలంటే 10 ఏప్రిల్, 1950 నాడు చెలరేగింది ఆ సినీ 'ప్రభంజనం'. ఆ తుఫాన్ స-రి-గ-మల ప్రకంపనలూ, హొయలూ, సొగసులూ, అందాలూ ఇన్నేళ్లైనా ఇంకా 'తాజా'గా అనిపిస్తాయి. వినిపిస్తాయి. ఎడారిలో 'ఒయాసిస్'లా మనస్సులను పులకించి 'ఓహో...!', 'ఆహా...' అని తలచుకునేలా చేస్తాయి. ఆ ప్రళయకారీ 'సంగీతపు తుఫాన్' జనకులు 'శంకర్, జైకిషన్'లు. వాళ్లను హిందీ సినీప్రపంచానికి పరిచయం చేసిన రసిక 'సంగీత' శిఖామణి 'రాజ్‌కపూర్'.

"అరే! రాజ్‌కపూర్ నటుడు, నిర్మాత, దర్శకుడు కదా... సంగీత శిఖామణి అంటాడేమిటీ?" అని నొసలు చిట్లించుకునే రసికులకు ఇక్కడో 'ముచ్చట' చెప్పాలి.

రాజ్‌కపూర్ సంగీతం గురించి బాగా తెలిసినవాడు. అసలు ఒకానొక సమయంలో 'సంగీతజ్ఞుడు' కావాలనుకున్నవాడే. అందరు దర్శకనిర్మాతల్లా కాక, సంగీతాన్ని వినసొంపుగా, ఇంపుగా కథనగమనానికి మెట్లుగా వాడుకున్నాడు. సంగీత దర్శకులెవరైనా కానీండి, వారినుంచి తనకు కావాల్సిన ఎఫెక్ట్సులను రాబట్టుకోవటంలో ఘటికుడు, సమర్థుడు 'ఆర్కే'. అందుకే 'ఆర్కే' సినిమాలు ఎంత ఆలస్యంగా మొద్దునడక నడుస్తూ వచ్చినా రసికులు ఆతృతతో ఎదురుచూసేవాళ్లు.

ఆయన సినీ జీవితపు నాలుగు స్తంభాలు...

'శంకర్' - మన హైద్రాబాద్ గల్లీలో సైకిల్ తొక్కిన మొండి పెహెల్వాన్.

'జైకిషన్' - హీరోలా తిరిగే 'రంగీలా షౌకీన్ రతన్'

'హసరత్ జయపూరీ' - ఒకప్పుడు జయ్‌పూర్ నగరవీధుల్లో బొమ్మలమ్ముకున్న అసాధారణ గీతకారుడు,

షాయర్ 'శైలేంద్ర' - రైల్వేలో ఉద్యోగం వెలగబెట్టినా, సాయంత్రం ముషాయిరాల్లో జనాలను తన 'షాయరీ'తో కదిలించే 'సాహితీ వస్తాద్'

గాన సామ్రాజ్ఞి లతామంగేష్కర్ - 'దర్దీగీతోంకా బేతాజ్ బాదషా... ముకేష్' నా 'ఆత్మ' అనేవాడు ఆయన. ఆ రోజుల్లోని విశిష్ట అందాల తార 'నర్గీస్' తన స్ఫూర్తి అని గట్టిగా ఒత్తిచెప్పేవాడు.

'కొత్త ముంబాయి' నుండి 'దాదర్'వెళ్లే 'ఈస్టర్న్ హైవే' చెంబూర్ సర్కిల్ దాటుతుంటే ఎడంవైపు విశాలమైన స్టూడియోకు స్వాగతం చెప్పే పెద్దగేటు ఉంటుంది. దానిపక్కనే 'ఇంతెత్తు' ఎంబ్లమ్ కనిపిస్తుంది.

'ఆర్కే పిక్చర్స్' - చిరయవ్వనమైన గుర్తు అది.

ఒక చేతిలో వయొలిన్ - మరోచేత్తో ఆత్మీయంగా పట్టుకున్న అమ్మాయి - వెనక్కి పడిపోతుందేమో అన్నంత వంగిపోయి ఉంటుందా అమ్మాయి. కానీ 'ఆర్కే' సంగీతం ఎవ్వర్నీ పడిపోనీయలేదు ఆరోజుల్లో...

సినీ సంగీతం సంపూర్ణంగా రాగాల్లో ఇమిడి ఉండలేదు. సన్నివేశాలకు అనుగుణంగా పాటలు కావాల్సిందే. డైరెక్టరు జోరు... ఫైనాన్సియర్ల హోరు... కథను ముందుకు నడిపించడానికి గీతాల పాత్ర... సంగీతం సాగించే మధురయాత్ర... ప్రిల్యూడ్... ఇంటర్‌ల్యూడ్...బ్యాక్‌గ్రౌండ్ స్కోర్... ఇలా సాగుతుంది సినిమా సంగీతం.

ఇప్పుడొస్తున్న అర్థంపర్థం లేని గజిబిజి చప్పుళ్ల మేళనం... 'ఢింగ్...ఢాంగ్'లాంటి లయా తాళమూ లేని అల్లర్ల 'లొల్లి'... రీమిక్స్ పేరుతో సాగే నిరర్థకమైన చౌకబారు 'హోరు'నే 'సంగీతం' అనుకునే 'రసికులు' - ఒక్కసారి ఓపిక చేసుకుని పాత 'ఆర్కే' సినిమాల్లోని 'శంకర్ జైకిషన్'ల ఏ గీతాన్నైనా వినే కష్టం చేస్తే - 'లొల్లి సంగీతానికీ' - 'శ్రావ్యమైన సంగీతానికీ' తేడా ఏమిటో సుస్పష్టంగా విదితమవుతుంది.

బర్సాత్‌లో మొత్తం 11 పాటలు... అందులో శైలేంద్ర రెండు మాత్రమే రాశాడు.

- 'బర్సాత్ మే హమ్‌సే మిలే తుమ్'

- 'పత్‌లీ కమర్ హై'

'తీసరీ కసమ్'లో మొత్తం తొమ్మిది పాటలు ... ఆరు శైలేంద్రవి.

'పాటలు రాయవయ్యా బాబూ...! సినిమా నిర్మాణం నీకు కుదరని పని... వద్దులే!' అని ఎంత సముదాయించినా వినక మొండిగా 'తీసరీ కసమ్' నిర్మాణానికి సిద్ధపడ్డాడు శైలేంద్ర. ఖర్చు తడిసి మోపెడు కాదు 'వెూ... ఫెథవూ' అయింది. సినిమా ఫెయిలయ్యింది. తట్టుకోలేకపోయింది శైలేంద్ర కవిహృదయం... బెంగతో జబ్బుపడ్డాడు. ఆసుపత్రికి వెళ్తూ వెళ్తూ... 'చెంబూర్'లో 'ఆర్కే కాటేజ్' దగ్గర కాసేపు ఆగాడు... తెల్లారితే 'రాజ్‌కపూర్ పుట్టినరోజు'... పెద్ద 'జల్సా పార్టీ ప్రోగ్రాం!' మరీ ఆలోచించకు నేస్తం... త్వరగా బాగైపోతావ్ ... డోంట్‌వర్రీ...! 'మేరా నామ్ జోకర్'కు పాటలు రాసేదుందా లేదా? నువ్వు కాక ఇంకెవరు రాస్తారయ్యా బాబూ' అని నవ్వించాడు రాజ్‌కపూర్. కానీ రాజ్‌కపూర్ బర్త్‌డే పార్టీలో అపశృతులు దొర్లాయి. 'శైలేంద్ర పోయాడు' అని వార్త వచ్చింది. అందరూ స్థాణువులై పోయారు. రాజ్‌కపూర్ కళ్లు వర్షించాయి. 'సజన్ రే ఝూట్ మత్ బోలో... ఖుదాకే పాస్ జానాహై' అని 'తీసరీ కసమ్'లో రాసుకున్న 'శైలేంద్ర' నిజంగానే ఖుదాకే పాస్ వెళ్లిపోయాడు. 'మేరా నామ్ జోకర్' లోని శైలేంద్ర రాసిన అసంపూర్ణగీతాన్ని తనయుడు 'షైలీ శైలేంద్ర' పూర్తిచేశాడు.,

'జీనా యహా మర్నా యహా
ఇస్‌కే సివా జానా కహా"

మనసా... తెలుసా?



కౌన్సెలింగ్ సైకాలజిస్ట్,
పర్సనాలిటీ
డెవలప్‌మెంట్ ట్రైనర్,
ఫోన్ :
9849130141

హిప్నో కమలాకర్

ఆఫీసు పనితోనూ, ఇంటి పనితోనూ సతమతమైపోతున్నాను. నాకంటూ ఎలాంటి సమయాన్నీ కేటాయించలేకపోతున్నాను. చాలామంది ఆడపిల్లల తల్లులు ఎప్పుడు పడితే అప్పుడు షాపింగ్ చేస్తుంటారు. వారికి సమయమెలా సర్దుబాటు అవుతోందో అర్థం కావడం లేదు.

– విజయ, ఏలూరు.

మీరు మీకంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవాలి. ఓ నిర్దిష్ట కార్యక్రమానికి అలవాటుపడాలి. అప్పుడే వెసులుబాటు దొరుకుతుంది. మొదట మీరేం పనులు చేయాలనుకుంటున్నారో ఒక పేపరుపై రాసుకోండి. వాటిలో ముఖ్యమైనవి ముందుగా చేసుకోండి. మిగిలినవి తరువాత చేయండి. ఈ పద్ధతి మొదట్లో కాస్త ఇబ్బందిగానే ఉంటుంది. కొద్ది రోజుల తర్వాత సులువుగా అనిపిస్తుంది. నెలలో ఎన్నిసార్లు షాపింగ్‌కు వెళ్లాలనుకుంటున్నారో, ఎన్నిసార్లు బ్యూటీపార్లర్‌కు వెళ్లాలనుకుంటున్నారో నిర్ధారించుకోండి. వాటినీ లిస్టులో చేర్చండి. ఆ ప్రకారం చకచకా పనులు పూర్తి చేసుకుని షాపింగ్‌కు, బ్యూటీపార్లర్లకు వెళ్లొచ్చు.

నేనో గవర్నమెంట్ ఆఫీసులో పనిచేస్తున్నాను. ఉద్యోగం చేసే మహిళలను సహోద్యోగులు కించపరుస్తుంటారనీ, అమర్యాదగా ప్రవర్తిస్తారనీ విన్నాను. కానీ మా దగ్గర విషయం వేరు. ఇక్కడ కొందరు మహిళలు పనివేళల్లోనే బాతాఖానీ చేస్తుంటారు. వాళ్ల పనిభారమంతా నాలాంటి వాళ్ల మీద పడుతుంటుంది. వాళ్లను దారిలో పెట్టడానికి గానీ, క్రమశిక్షణ చెప్పడానికి గానీ కుదురుతుందా?

– ఆదినారాయణ, గుంటూరు.

ఆడైనా, మగైనా మనం ఒకటి గ్రహించాలి. పనికి సంబంధించిన నియమాలు, క్రమశిక్షణ ఎవరికైనా ఒక్కటే. సమానజీతం, సమానగౌరవం, అన్నివిధాలా సమానం అని అనుకుంటున్నప్పుడు పనీ సమానంగా చేయాలి. మీ ఆఫీసులో నోటీస్ బోర్డుపై పని నియమావళి గురించి ఓ జాబితా తయారుచేసి అందరికీ కనబడేలా పెట్టండి. ఇలా చేయడంవల్ల మనుషుల నడవడిలో మార్పుతెచ్చే అవకాశం ఉంటుంది.

1. ఏ ఉద్యోగినైనా ఆఫీసులో తానూ ఒకరిని అనుకోవాలేతప్ప, తనో ప్రత్యేకమైన వ్యక్తిని అనుకోవడం తప్పు. 2.ఆఫీసుకు ఆలస్యంగా రాకూడదు. 3. లంచ్ అవర్‌ను ఎక్కువ సేపు తీసుకోకండి. 4.మహిళగా సమాజంలో లభించే కొన్ని మినహాయింపులను కెరీర్‌కు సంబంధించిన స్వేచ్ఛకు ముడిపెట్టకండి.

నా సహోద్యోగినులంతా ఎక్కువగా చీరలే కట్టుకుంటారు. నేను సల్వార్ కమీజ్‌లు వేసుకుంటున్నాను. మా కొలీగ్స్ లోనే ఒకావిడ అందరిపై పెత్తనం చెలాయిస్తారు. నువ్వు చీరలు ఎందుకు కట్టవు ? అని నన్ను గదమాయిస్తారు.

– నళిని, వైజాగ్.

మనకు ఏ దుస్తులు సౌకర్యంగా ఉంటే వాటిని వాడాలి. మనసుకు నచ్చినవి, చూడచక్కగా ఉండేవి, హాయిగా ఉండేవి వేసుకునే హక్కు మనందరికీ ఉంది. ఈ విషయాన్ని మీరు ఆవిడకు సున్నితంగా చెప్పాలి. అయినా సరే ఆమె వైఖరిలో మార్పు రాకపోతే, ఆఫీసులో ఆఫీసు విషయాలు మాత్రమే మాట్లాడండి అని చెప్పండి. అయినా ఆమె అదే పద్ధతిని కొనసాగిస్తుంటే... ఆమె మాటల్ని మీరు వినడం మానేయండి. మీపని మీరు చెసుకుంటూ పోండి. ఆవిడే మానేస్తుంది.

సమస్యలకు ఆహ్వానం

మీకు లేదా మీవాళ్లకు మానసికమైన సమ్యలేమైనా తలెత్తాయా? ఏం చేయాలో పాలుపోక సతమతమవుతున్నారా? అయితే వెంటనే ఆ సమస్యేంటో మాకు తెలియజేయండి. సైకాలజిస్ట్ శ్రీ హిప్నోకమలాకర్ తగిన పరిష్కారాన్ని తెలియజేస్తారు.

మా చిరునామా: ప్రజాశక్తి ఆదివారం అనుబంధం, **స్ట్రీట్ నెంబర్: 1, అశోక్ నగర్, హైదాబాద్ - 500 020.**



విజ్ఞాన వీచిక

2020లో చంద్రునిమీదకు, 2030లో అంగారక గ్రహానికి

ఎస్. వెంకట్రావు

గత మూడు వారాలుగా చంద్రమండల యాత్ర గురించి ఈ కాలమ్‌లో చర్చిస్తున్న అంశాలకు క్లైమాక్స్‌లాగా ఈ వారంలో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా' ప్రకటన వెలువడింది. 2004లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ చేసిన ప్రకటనకు అనుగుణంగా తాను రూపొందించిన చంద్రయాన కార్యక్రమాన్ని నాసా తొలిసారిగా సోమవారం నాడు వెల్లడించింది. హూస్టన్‌లోని జాన్సన్ అంతరిక్ష కేంద్రంలో సోమవారం నాడు 'నాసా' ఉపాధిపతి షానాడేల్ ఒక పత్రికాగోష్ఠిలో వెల్లడించిన వివరాలూ, అదే సమయంలో 'నాసా'కు చెందిన 'చంద్రమండల యాత్ర' డైరెక్టర్ స్కాట్ హోరోవిట్జ్ చెప్పిన విషయాలూ క్రోడీకరిస్తే అమెరికా పథకం క్రింది విధంగా ఉంది:

లక్ష్యాలు

2024 నాటికి అంతర్జాతీయ సహకారంతో 'నాసా' చంద్ర మండలం మీద ఒక శాశ్వత మానవ సహిత స్థావరాన్ని నెలకొల్పుతుంది. ఈ నిర్మాణంలో అమెరికాతోబాటు రష్యా, యూరప్, జపాన్, భారత్, చైనా తదితరదేశాల అంతరిక్ష పరిశోధనా సంస్థలు భాగస్వామ్యం వహిస్తాయి. అయితే ఈ మొత్తం కార్యక్రమానికి నాయకత్వం మాత్రం అమెరికాదే. అన్ని దేశాలూ పాల్గొనేందుకు వీలుగా ఈ స్థావరాన్ని బహిరంగ వేదిక మాదిరిగా తయారుచేస్తారు. అంటే ఏ దేశమైనా ఈ కేంద్రానికి అనుబంధంగా తన విభాగాన్ని ఏర్పాటుచేసుకుని పరిశోధనలు చేసుకోవచ్చు. ఆవిధంగా ఎక్కువ దేశాలు పాల్గొంటున్న కొద్దీ ఈ స్థావరం ఒక పెద్ద బహుళదేశ కాలనీ మాదిరిగా తయారవుతుందన్నమాట.

ఈ స్థావరం చంద్రమండలం మీద పరిశోధనలకు కేంద్రంగా ఉండడమే కాక, 2004లో జార్జి బుష్ ప్రకటించినట్లు అంగారక గ్రహానికీ, సూర్యకుటుంబం దాటి ఇతర గ్రహరాసులకూ మానవులను పంపడానికి ఒక మధ్యంతర కేంద్రంగా పనిచేస్తుంది. చంద్రునిమీద గాలి లేదు. గురుత్వాకర్షణ శక్తి చాలా తక్కువ. కనుక అక్కడినుండి అంతరిక్ష వాహనాలను భూమ్మీదకన్నా తక్కువ ఇంధనంతోనూ, తక్కువ ప్రయాసతోనూ రోదసిలోకి ప్రయోగించవచ్చు.

చంద్రమండలం మీద మనుషులు శాశ్వతంగా నివాసం ఏర్పరచుకోవాలంటే గాలి, నీరు, ఇంధన సరఫరాలు ఉండాలి. దానికి వీలుగా చంద్రుని దక్షిణ ధృవంలోని ఒక క్రేటర్ లో ఈ స్థావరం నెలకొల్పాలని భావిస్తున్నారు. (చంద్రోపరితలం మీద ఉల్కలు పడినప్పుడు ఏర్పడిన విశాలమైన గొతులను క్రేటర్‌లు అంటారు). దక్షిణ ధృవం ఎక్కువ రోజులో ఎక్కువ సమయం సూర్యునివైపు తిరిగి ఉంటుంది. అందువల్ల అక్కడ సూర్యరశ్మి కావలసినంత లభిస్తుంది. దీనితో అక్కడ సౌరశక్తిని ఇంధనంగా ఉపయోగించుకోడానికి అవకాశాలెక్కువ. రెండోది చంద్రమండలంలోని ధృవపు క్రేటర్లలో నేల అడుగున నీరు, రకరకాల వాయువులు వుండే అవకాశముందని ఖగోళ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. చంద్ర మండలం మీద మానవుడు అడుగుపెట్టినప్పటికీ చంద్రుని ధృవాల గురించి మనకు తెలిసింది చాలా తక్కువ. అందువల్ల అక్కడ నీరు, వాయువులు ఉన్నట్లు బయటపడితే వాటితో మానవుని మనుగడ సాగించడానికి కావలసిన వనరులనూ, ఇంధనాన్నీ సమకూర్చుకోవడం సులువు అవుతుంది. ఉదాహరణకు నీరుగనుక బయటపడితే దానినుండి మనిషి బతకడానికి అత్యవసరమైన ఆక్సిజన్‌ను ఆ స్థావరంలోనే తయారుచేసుకోవచ్చు. అప్పుడు చంద్రుని మీదకు ప్రత్యేకంగా భూమ్మీదనుండి ఆక్సిజన్ తీసుకెళ్ళాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా ఇక్కడ అణువిద్యుదుత్పత్తికి అవసరమైన హీలియం3 పెద్ద ఎత్తున లభిస్తుంది.

వాహనాలు

చంద్రమండల యాత్రకోసం ఇప్పటికే రెండు రకాల వాహనాలను 'నాసా' రూపొందిస్తున్నట్లు చెబుతున్నారు. భూమ్మీదనుండి వ్యోమనౌకలను చంద్రునిమీదకు తీసుకుపోయే రాకెట్లు మొదటిరకం వాహనాలు. ఈ రాకెట్టును ఎరెస్-1 అని పిలుస్తున్నారు. ప్రస్తుతం అంతరిక్ష యాత్రలకోసం 'నాసా' ఉపయోగిస్తున్న స్పేస్‌షటిల్ మాదిరిగానే చంద్రునిమీదకు వెళ్ళి వచ్చే విమానాలమాదిరి వ్యోమనౌకలను నిర్మించబోతున్నారు. వీటిని 'ఓరియన్' అంటున్నారు. అంతరిక్షయాత్రలకు షటిల్ కార్యక్రమం ఉపయోగపడినట్లే చంద్రలోక యాత్రలకు 'ఓరియన్' కార్యక్రమం ఉపయోగపడుతుందన్నమాట.

ఖర్చులు

చంద్రమండలంలో స్థావరం నెలకొల్ప డానికీ, చంద్రమండల యాత్రకుపయోగపడే వాహనాల తయారీకి ఎంత ఖర్చవుతుందన్న విషయంపై 'నాసా' అధికారులు అధికారిక అంచనాలు వెలువరించలేదు. అనధికార అంచనాల ప్రకారం స్థావర నిర్మాణానికి 10,000 కోట్ల డాలర్లు (సుమారు 4,50,000 కోట్ల రూపాయలు) ఖర్చవుతుంది. 'నాసా' ప్రస్తుతం తన అంతరిక్ష కార్యక్రమాలన్నిటికీ కలిపి ఏటా 1800 కోట్ల డాలర్లు ఖర్చు చేస్తోంది. ఈ సొమ్ముతో పోలిస్తే చంద్ర మండలస్థావర నిర్మాణం ఖర్చు చాలా ఎక్కువే. పైగా అక్కడితో ఆగక, అంగారకగ్రహం మీదకు మానవులను పంపడానికి చంద్రుని మీదనుండి అంతరిక్షవాహనాలను ప్రయోగించా లంటే మొత్తం 6,00,000 కోట్లడాలర్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. ఇవన్నీ ఇప్పటి లెక్కల ప్రకారం కాని 2030 నాటికి అంగారక గ్రహయాత్ర ఆరంభమయ్యేనాటికి పెరిగే ఖర్చును కలుపుకుంటే ఒక లక్షకోట్ల డాలర్లు (ట్రిలియన్ డాలర్లు) ఖర్చవుతాయని అంచనా. ఇంత ఖర్చు అమెరికా ఒకటే అందునా 'నాసా' ఒక్కటే భరించగలదా? నిస్సందేహంగా భరించలేదన్నది సమాధానం. మరి కర్తవ్యమేమంటే దానికి కూడా నిపుణులు మార్గాంతరాలు చెబుతున్నారు. ఒకటి, అమెరికా అంతరిక్ష బడ్జెట్టు పెంచడం. రెండోది వచ్చే ఇరవై అయిదేళ్లలో కార్యక్రమం పూర్తవుతుంది కనుక 'నాసా' బడ్జెట్టు ఏడాదికి 1800 కోట్లు దీనికి కేటాయిస్తే చాలా వరకు గట్టెక్కుతుంది. మూడు, ఇతర దేశాల భాగస్వామ్యం తీసుకోవడం. నాలుగు, చంద్రలోక యాత్రవెనుక వాణిజ్య ప్రయోజనాలున్నాయి గనుక ప్రయివేటు భాగస్వామ్యాన్ని కల్పించడం. ఈ మొత్తం మార్గాల ద్వారా డబ్బు సమకూర్చుకోవాలని 'నాసా' అధికారులు భావిస్తున్నారు. అదీగాక ప్రస్తుతం 'నాసా'కు చెందిన షటిల్ కార్యక్రమం 2010తో పూర్తవుతుంది. అక్కడితో స్పేస్ షటిల్స్ కాలం చెల్లిపోతుంది. 'నాసా' కొత్త స్పేస్ షటిల్స్ తయారు చేయడం లేదు. కనుక ఈ షటిల్ కార్యక్రమానికి అయ్యే డబ్బును కూడా చంద్రలోక యాత్రకు బదలాయించ వచ్చునని భావిస్తున్నారు.

కార్యక్రమం

'నాసా' అధికారులు రూపొందించిన కార్యక్రమం స్థూలంగా క్రింది విధంగా ఉంది:

2007: చంద్రమండల యాత్రగురించి 'నాసా' ఆధ్వర్యంలో ఒక అంతర్జాతీయ సమావేశం.

2008: చంద్రునిమీద స్థావర నిర్మాణానికి తొలిసారిగా ప్రయోగాత్మకంగా మానవ రహిత వాహనాన్ని పంపడం.

2010: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్ర నిర్మాణం పూర్తి. షటిల్ కార్యక్రమానికి స్వస్తి. ఆ డబ్బు చంద్రయానాలకు తరలింపు.

2020: చంద్రమండల దక్షిణ ధృవంపై స్థావర నిర్మాణం పూర్తి. మానవ సహిత అంతరిక్ష వాహనాల రాకపోకలు. వారానికొకసారి మనుషులు భూమికి తిరిగి రాక.,

2024: శాశ్వత మానవ నివాసానికి అన్ని ఏర్పాట్లు పూర్తి. ఆరుమాసాలకొక బ్యాచీ చొప్పున వ్యోమగాముల రాకపోకలు.

2030: చంద్రునిమీదనుండి మానవులతో కూడిన అంతరిక్ష వాహనం అంగారక గ్రహానికి పయనం జయప్రదం కావాలని మనసారా కోరుకుందాం!

కొత్త పుస్తకాలు

అద్దంలో చందమామ (కథలు)

శ్రీమతి కె. ప్రవీణరెడ్డి కలంనుంచి వెలవడిన చిన్నకథల సంపుటి 'అద్దంలో చందమామ'. ఈ పుస్తకంలో ఓ డజను కథలు చోటుచేసుకున్నాయి. వీరి మొదటి కథ 'దూరం'. దీనిలో పాతకాలం నాటి 'అత్త', మధ్యకాలం నాటి యజమానురాలు 'శ్యామల', నేటి కాలానికి ప్రతినిధులైన ఆమె పిల్లలు 'సంజయ్', 'దీపిక'ల పాత్రలు. ఇది జనరేషన్‌గ్యాప్‌కు సంబంధించిన అభిరుచులు, ఆకర్షణలకు సంబంధించిన కథ. సహజత్వం దీనిలో వెల్లివిరుస్తుంది. గ్రంథనామమైన 'అద్దంలో చందమామ' కథ కొద్దిగా పెద్దదేనని చెప్పుకోవాలి. ఈ కథలో విస్తరిస్తున్న నగర నాగరికత, కుంచించుకుపోతున్న మానవతా విలువలు, మృగ్యమౌతున్న గ్రామీణసంస్కృతి రూపురేఖావిలాసాలు, దేశవిదేశాలు తిరిగాక గతస్మృతులుగా మిగిలిన కొంపగోడు గురించి రచయిత్రి సుదీర్ఘంగా వివరించారు. గత చిత్రాల్ని ఆధునిక టెక్నాలజీతో విడివిడిగా షాట్స్‌తీసి సౌండ్‌ఎఫెక్టుతో సిడీగా తీసిన వైనం ఈ కథలో గల ప్రత్యేకత.

'ముద్ర'కథ ద్వారా తెలుగుభాష తెలుగువాడికి అందరాని పండు అవుతోందన్న వాదనను బలపరిచేదిగా ఉంది. అలాగని ఈ కథ తెలుగు భాషను శ్రద్ధగా నేర్చుకొమ్మనీ చెప్పదు. ముత్యాలనగ కొనుగోలు చేయక, ఆ సొమ్ము వెచ్చించి, వజ్రం లాంటి ప్రయోజకుడైన అబ్బాయిని అల్లుడుగా పొందిన సౌజన్య కథ 'అమూల్యా భరణం', 'అపాత్రదానం', 'సముద్రం' కథలు విషయాన్ని శీర్షికద్వారానే బహిర్గతం చేశాయి. 'నవ్య'వారపత్రికలో బహుమతిపొందిన కథ 'గెలుపు'. ఇది బెట్టింగ్‌కు సంబంధించింది. ఫ్రెండ్ కథ అమెరికాలోని కాలిఫోర్నియా, టోరంటోవంటి సుందరనగరాల నేపథ్యంతో అల్లారు.

'నిజం' కథ ప్రేమకు సంబంధించింది. 'దెబ్బకు వదిలిన దెయ్యం' కథ ఇష్టంలేని పెళ్లికి ఒప్పుకోనని చెప్పి, తమ పాచిక పారనందుకు సంతోషించగలిగిందీను. 'ఎవరికెరుక ఈ లోకంలో...', 'బ్లూబెల్స్' కథలు ఒక్కటి పరోపకారానికి అద్దంపట్టేదిగానూ, మరోటి ప్రేమకు నిలువెత్తు నిదర్శనంగానూ ఉన్నాయి.

అద్దంలో చందమామ (కథలు)
రచయిత్రి : కె. ప్రవీణరెడ్డి, వెల : రూ. 40/-, పేజీలు : 129
ప్రతులకు : విశాలాంధ్ర బుక్ హౌస్ అన్ని బ్రాంచీలలో

- డా॥ మంతెన



సుగమ్ బాబు
వింగ్స్
డేవిడ్ సుల్మాన్
వెల : 50/-, పేజీలు : 72
ప్రతులకు: న్యూ లైఫ్ ప్రజంటేషన్స్
502, సాయితేజ ఎన్‌క్లేవ్, వెంకటరమణ నగర్, సూరారమ్ ఎక్స్ రోడ్స్, హైదరాబాద్

హృదయ కవనాలు
సాయి లక్కరాజు
వెల : 30/-, పేజీలు : 44
ప్రతులకు :
సాయి లక్కరాజు
డోర్ నెం. 14-7-7,
మారీసుపేట, తెనాలి - 522 202
గుంటూరు జిల్లా.

విజయానికి రాచబాట

ఇది కెరీర్ ప్రపంచం. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించేందుకు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరం. ఈ పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదిగేందుకు వ్యక్తిత్వ వికాస శిక్షణ అనివార్యం. ఈ నేపథ్యంలో నగరాల్లో ఈ తరహా శిక్షణాసంస్థలు కోకోల్లలుగా పుట్టుకొస్తున్నాయి. ఈ అంశంపై ఎన్నో పుస్తకాలు వెలువడుతున్నాయి. ఈ కోవలో ప్రసిద్ధిగాంచిన మాస్టర్ ట్రైనర్‌గా జయసింహ గుర్తింపు పొందాడు. ఆయన భారతీయ వాయుసేనలో కిందిస్థాయినుండి, లీడర్‌స్థాయికి ఎదిగిన వ్యక్తి. బెంగుళూరులో విజన్ సంస్థకు, మేనేజింగ్ ఇన్నోవేషన్స్ అనే ప్రముఖ వ్యక్తిత్వ వికాస సంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. దేశమంతటా వ్యక్తిత్వ వికాస శిక్షణాసేవలందిస్తున్నారు.

ఈ పుస్తకంలో 12 అధ్యాయాలున్నాయి. విజయ రహస్యాలు, మార్పు అత్యవసరం, విజయానికి సూత్రాలు, ప్రవృత్తి-ప్రేరణ, మనోలోకపు మహనీయత, అనుబంధాల ఆవశ్యకత, స్వరూపం... తదితరాలను పుస్తకంలో చర్చించారు.

తమ తమ రంగాలలో అత్యున్నత స్థాయికి చేరిన పలువురు మహనీయులను స్ఫూర్తిగా చూపుతూ రచయిత వ్యక్తిత్వ సంబంధ అంశాన్ని సులువుగా చెప్పారు. కొన్ని 'అభ్యాసాల్ని' ఇచ్చారు. ముందుగా కృతనిశ్చయానికి రావడం, మార్పు అత్యవసరమని గుర్తించడం, లక్ష్యాన్ని గుర్తించడం, తదుపరి మనసులోని అవకతవకల్ని సరిచేసి కృషితో ముందుకుపోవటం, మానవసంబంధాల ఆవశ్యకతను గుర్తించడం, స్వస్వరూపాన్ని అవగతం చేసుకోవడం, తనలోని శక్తిని గుర్తించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడంవల్ల అసాధ్యం నుండి సాధ్యానికి ఎదిగి, జీవితాన్ని ఫలప్రదం చేసుకునే అంతరవ్యక్తిత్వ సోపానాల్ని ఈ పుస్తకంలో చర్చించారు. ఈ పుస్తకాన్ని మాజీముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబూ నాయుడు ముందు మాట రాశారు. జయసింహ ఎన్ఎల్‌పి ప్రక్రియను పలుసందర్భాల్లో ఉటంకించారు. జీవితంలో ఉన్నతంగా ఎదిగేందుకు తపన చెందే ప్రతి వ్యక్తికీ ఈ పుస్తకం తప్పనిసరిగా స్ఫూర్తినివ్వగలదు.



అసాధ్యం నుంచి సాధ్యానికి
రచయిత: స్క్వాడ్రన్ లీడర్ జయసింహ పుటలు: 188, వెల : 95/-
ప్రతులకు : నీల్ కమల్ పబ్లికేషన్స్ ప్రై. లిమిటెడ్
సుల్తాన్ బజార్, హైదరాబాద్ - 500095 ఫోన్ : 24757140

- తంగెళ్ళపల్లి కనకాచారి

నిమ్మ ఉప్పుతో...

తయారు చేసే పద్ధతి అంతా ఒక్కటే. నిమ్మరసం బదులు నిమ్మవుప్పు నీళ్లలో కలిపి, ఆ రసాన్ని అన్నంలో కలపాలి. దబ్బపళ్లు, నిమ్మపళ్లులేని రోజుల్లో అత్యవసరంగా కావాలి అనుకున్నప్పుడు ఇలా చేసుకోవచ్చు. నిమ్మవుప్పుతో చేసేటప్పుడు ఉప్పు తక్కువగా వెయ్యాలి.

పులిహోర

దబ్బపండుతో...

దబ్బపండుతో పులిహోర చేసుకొనే పద్ధతి అంతా నిమ్మకాయలతో చేసుకున్నట్టే. నిమ్మరసం స్థానంలో దబ్బపండు రసం ఉపయోగించాలి.



చింతపండుతో...

చేసే పద్ధతి అంతా ఒకటే. నిమ్మరసం స్థానంలో చింతపండు పులుసు తీసుకుని అన్నంలో కపడమే తేడా.

రుచి

కావలసిన వస్తువులు

బియ్యం: పావుకిలో, శనగపప్పు: ఒక కప్పు, నిమ్మకాయలు: ఆరు, పసుపు: కొంచెం, ఉప్పు తగినంత, నూనె: పావుకిలో, ఎండుమిరప కాయలు: పది, కరివేపాకు :కొంచెం, ఆవాలు: ఒక టీ స్పూన్.

తయారు చేసే విధానం

బియ్యాన్ని బాగా కడిగి అన్నం వండాలి. అన్నాన్ని ఒక పళ్లెంలో బోర్లించుకోవాలి. వేడి చల్లారకముందే కొంచెం నూనె, నిమ్మరసం, కొద్దిగా కరివేపాకు, పసుపు, ఉప్పు వేసి బాగా కలిసేటట్లు కలపాలి. శనగపప్పు నానబెట్టి వుంచుకోవాలి.

ఒక మూకుడులో నూనెపోసి, అందులో మిరపకాయలు, శనగపప్పు, ఆవాలు, కరివేపాకు బాగా వేయించి అన్నంలో కలపాలి. అవసరమనుకుంటే తాలంపులో పచ్చిమిరపకాయలుకూడా వేసుకోవచ్చు.

కలం స్నేహం

హాయ్ చిన్నారి నేస్తాలూ!

మీక్కూడా వీళ్లలాగా కలంస్నేహం చెయ్యాలని ఉందా? మరి ఆలస్యం ఎందుకు? ఒక పోస్ట్‌కార్డు తీసుకుని మీ పేరు, వయసు, తరగతి, స్కూలు, హాబీలు, చిరునామా రాయండి. ఆ తర్వాత మీ **కలర్‌ఫొటో**ను అతికించి పోస్టు చెయ్యండి. అంతే ఎంచక్కా ప్రచురిస్తాం. అన్నట్టు, ఈ పుస్తకాన్ని మీ స్నేహితులకూ చూపించి అన్ని విషయాలూ చెప్పండి. వాళ్లకు కూడా కలంస్నేహం చెయ్యాలని వుంటే కార్డు మీద రాసి మాకు పంపమనండే. మరి మా అడ్రస్:

కలం స్నేహం, బాలనేస్తాలు, ప్రజాశక్తి, స్ట్రీట్ నెం.1, అశోక్‌నగర్, హైదరాబాదు.

పేరు : చిర్లంబెర్ల నాగహరిణి
చదువు: 8వ తరగతి
స్కూలు: లయోల పబ్లిక్ స్కూల్
హాబీలు: చదవడం, ఆటలాడడం.
చిరునామా : సిహెచ్ నాగహరిణి,
డాటరాఫ్ వెంకటరమణ,
ఇంటి నెం: 7/99,
గాంధీ బజారు, మార్కాపురం,
ప్రకాశం జిల్లా. 523 316.

పేరు : అనరాజు గణేష్
వయసు : 10 సం॥
చదువు: 5వ తరగతి
స్కూలు: శ్రీవాణి విద్యాలయం
లక్ష్యం: టీచర్ అవడం
హాబీలు: ప్రజాశక్తి చదవడం.
చిరునామా : ఎ.గణేష్,
సన్నాఫ్ నర్సింలు, నంగునూరు
(పోస్ట్ & మం), మెదక్ జిల్లా. 502 280.

పేరు : పాపగాళ్ళ పరశురాములు
వయసు : 15 సం॥
చదువు: 10వ తరగతి
స్కూలు: నేషనల్ హైస్కూల్
లక్ష్యం: టీచర్ అవడం
హాబీలు : ప్రజాశక్తి చదవడం, కబడ్డీ ఆడడం, కవితలు రాయడం, సేకరించడం.
చిరునామా : పి.పరశురాములు, సన్నాఫ్ బుచ్చయ్య,
తాడూర్ (గ్రా & మం), మహబూబ్‌నగర్ - 509 209.

పేరు : ధనాకుల శిరీష
చదువు: 8వ తరగతి
స్కూలు: లయోల హైస్కూల్
హాబీలు: డాన్స్ చేయడం, చదవడం, ఆడడం.
చిరునామా : డి.శిరీష,
డాటరాఫ్ వెంకటేశ్వర్లు,
ఇంటి నెం: 7/238, నెహ్రూ బజారు,
మార్కాపురం, ప్రకాశం జిల్లా. 523 316.

పేరు : జక్కా మన్మధరావు
వయసు : 15 సం॥
చదువు: 10వ తరగతి
స్కూలు: వీర్రాజు టాలెంట్ స్కూల్
లక్ష్యం: టీచర్ అవడం
హాబీలు : పజిల్స్ నింపడం.
చిరునామా : జె.మన్మధరావు,
సన్నాఫ్ కృష్ణమూర్తి, జొన్నలపాడు,
సానివాడ (పోస్ట్), గార (మం), శ్రీకాకుళం జిల్లా.

పేరు : ఎం.సి.లింగమయ్య
వయసు : 15 సం॥
చదువు: 9వ తరగతి
స్కూలు: సి.ఎస్.ఐ హైస్కూల్
లక్ష్యం: సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అవడం
హాబీలు: క్రికెట్, ఫుట్‌బాల్ ఆడడం.
చిరునామా : ఎం.సి.లింగమయ్య,
సన్నాఫ్ రామయ్య,
నందికొట్కూరు (పోస్ట్), కర్నూలు జిల్లా. 518 401.